

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు , శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

రాష్ట్రంలో 30న భారీ బందోబస్తు



మిగతాది 8లో

ప్రచారాలకు వరణ దేవుడి అడ్డుకట్ట



మిగతాది 2లో

మహేశ్వరంలో సబితమ్మ గెలుపు ఖాయం

- ఉన్నత విలువలు కలిగిన మహిళా నేత సబితమ్మ
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- రూ.670 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు





నవతెలంగాణ-బడంగ్‌పేట

ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తూ ఉన్నత విలువలు కలిగిన మహా నేత మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ కొనియాడారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సుల్తాన్‌పూర్ సమీపంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు మంత్రి సబితమ్మ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేస్తున్నారని, భూదేవికి ఉన్నంత ఓపిక ఆమెకు ఉందన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు. నియోజక వర్గంలో ఉన్న ప్రధాన సమస్యలను పట్టుపడి పరిష్కారం కోసం కృషి చేస్తారని, కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాల వల్లే భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయని, ఆ సమస్య పరిష్కారం కోసం వంద కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ఎస్ ఎన్‌డీపీ నిధులతో నాళాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కోట్లాది రూపాయలతో చెరువులను అభివృద్ధి పనులను చేపటడంతో పాటు కోట్లాది రూపాయలతో మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నారని మిగతాది 2లో

అభివృద్ధిపై బీఆర్ఎస్ నేతలను నిలదీయండి



- వరదలొస్తే అరచేతిలో ప్రజలు ప్రాణాలు
- డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి
- బీఆర్ఎస్‌పై విరుచుకుపడిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

8లో...

వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు



8లో...

- బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్
- అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్‌లు,వీల్ చైర్‌ల ఏర్పాటు
- డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి

ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, పోలీసులు విస్తృత్తంగా తనిఖీలు

- రూ.1,01,020 నగదు సీజ్



8లో...

వజ్రేష్ యాదవ్ గెలుపు ఖాయం



7లో...

పీర్జాదిగూడ మేయర్ వెంకట్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు



7లో...

నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు

సీపీఐ(ఎం)కే ఉంది





- సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం వెంకటేష్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు సీపీఐ(ఎం)కే వుంది అని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం వెంకటేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం లోని కవాడిగూడ డివిజన్ సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి ప్రచార సభ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం వెంకటేష్ మాట్లాడుతూ. కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలో పథకాల పేరుతో కార్మికులకు మేనిఫెస్టో ద్వారా లేక అనేక హామీలు ఇస్తూ మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇదేవిధంగా అనేక హామీలు మిగతాది 2లో

ప్రచారాలకు వరణ దేవుడి అడ్డుకట్ట

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎన్నికల సమయంలోనే ఎంత ఎక్కువ మందిని కలిస్తే అంత బాగుంటుందనే తాపత్రయంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు భావిస్తారు. అభ్యర్థులు కొందరు సందిగ్ధంలో ఉంటే మరి కొందరు నమ్మకంగా పక్కా గెలుస్తానని ఊహల్లో ఉన్నారు. 30వ తారీఖున జరిగే ఎన్నికలు మూడో తారీఖున ఆధారపడి భవిష్యత్తు కొనసాగుతుంది. కమ్యూనిటీలను నమ్ముకుని ముందడుగు వేస్తున్న అభ్యర్థులు కొందరైతే సెంటిమెంటును అభివృద్ధిని నమ్ముకుని ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు మరికొందరు. ఆ సమయంలో గురువారం వీరి ఆశలపై నీళ్లు చల్లారు. చిన్నపాటి వర్షాని కి ఇంటికే పరిమితమైన కార్యకర్తలు పార్టీ నాయకులు బయటికి రాకుండా ప్రచార హోరులను మరుస ప్రభావం మధ్యాహ్నం కొంత తగ్గుముఖం పట్టినప్పుడు ప్రచారం కొనసాగించారు. అనంతరం అపార్టుమెంట్ వాసులతో ఫంక్షన్ హాళ్లలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. గురువారం కురిసిన వర్షాలకు ఖైరతాబాద్ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలైన బీఎస్ మక్త ఎంఎస్ మక్త, బంజారాహిల్స్ జూబ్లీహిల్స్ వెంకటేశ్వర కాలనీ డివిజన్లో పరిధిలోని వివిధ బస్తీలు సహితం చిన్నపాటి వర్షానికి రహదారులపై మురుగునీరు ప్రభావంతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొన్నారు.

గంగపుత్రులు ఐక్యమత్యాన్ని చాటుకోవాలి

- రాంనగర్ గంగ పుత్ర సంఘం అధ్యక్షులు కనుగుల వెంకటేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా గంగ పుత్రుల సామాజిక వర్గానికి చెందిన ప్రజలు తమ ఐక్యమత్యాన్ని చాటుకోవాలని, తద్వారానే గంగపుత్రులు రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత బలోపేతం అవు తారని రాంనగర్ గంగ పుత్ర సంఘం అధ్యక్షులు కనుగుల వెంకటేష్ అన్నారు. రాంనగర్ గంగ పుత్ర సంఘం 12వ వార్షికో త్సవ వేడుకలు ముషీరాబాద్ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కనుగుల వెంకటేష్ గంగపుత్ర సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గంగపుత్రులు రాజకీ య, సామాజిక రంగాల్లో రాణించాలని అన్నా రు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హైదరాబాద్ జిల్లా ఫిషరీస్ చైర్ వర్సన్ కొప్పు పద్మ, వైస్ చైర్మెన్ బి. వినోద్‌కుమార్, ముషీరా బాద్ బీజేపీ అభ్యర్థి వూస రాజు, సిటీ సంఘం అధ్యక్షులు సి.సదా నంద్, జనరల్ సెక్రటరీ పి.శంకర్, జియాగూడ సంఘం అధ్యక్షులు విజయ్ కిషోర్, ముషీ రాబాద్ సంఘం అధ్యక్షులు అమృత రాజ్, వారాసిగూడ సంఘం అధ్యక్షులు కె.సత్య నారాయణ, గోల్నాక సంఘం అధ్యక్షులు పి.మల్లేష్, గంగ తెప్పోత్సవ కమిటీ అధ్యక్షులు మహేందర్, బోయి గూడ సం ఘం అధ్యక్షులు మెట్టు ముత్యాలు, షేక్‌పేట సంఘం అధ్యక్షులు జి. నర్సింహారావు తదిత రులు పాల్గొన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఏరువా కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు కొలను శ్రీనివాస్, నాగుల రాజేందర్, నాగుల రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంటూస మహేష్, ఇసి సభ్యులు తాత శ్రీనివాస్, కొండ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా

- పేదలందరికీ కాంగ్రెస్ హయాంలోనే జరిగిన న్యాయం
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.విజయరెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తన తండ్రి పీజేఆర్ లాగే ఎల్లవేళలా అందుబాటులో ఉండి స్థానిక ప్రజలకు సేవ చేస్తానని ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం హిమాయత్ నగర్ డివిజన్ లోని దత్తనగర్, జనార్ధన్ వాడ, చంద్రనగర్ బస్తీ, ఓల్డ్ కబేలా ప్రాం తాల్లో స్థానిక ఓటర్లను కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పత్రాలను పంచుతూ తనకు ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పి.విజయరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని తెలిపారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, 200 యూనిట్లకరెంటు ఉచితంగా ఇస్తామని, తమ పార్టీ ప్రతిపాదించిన ఆరు గ్యారెంటీ పథకా లను ప్రజలం దరికీ అందేలా కృషి చేస్తా మని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఖైర తాబాద్ నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, కాంగ్రెస్ ముఖ్య నాయకు లు, కార్యకర్తలు, బస్తీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహేశ్వరంలో సబితమ్మ గెలుపు ఖాయం





(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. మంత్రి కృషితోనే నియోజక వర్గంలో కందుకూర్‌లో మెడికల్ కాలేజ్, లాకళాశాల, జూనియర్, డిగ్రీ కళాశాల,గురుకుల పాఠశాలలు,కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో పాక్స్‌ఖాన్ కంపెనీ ఏర్పాటుతో 1లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశామని, విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేవళ్ళ ఎం.పి.రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్,స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి

కార్మికులందరికీ సీఐటీయూ విజ్ఞప్తి



నవతెలంగాణ-ముషీరాబాద్

కార్మికవర్గ పోరాటాలలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొని అనేక కార్మిక పోరాటాలను జయ ప్రదం చేసేందుకు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తున్న సీపీఐ(ఎం)కి మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కుమారస్వామి, ఎం వెంకటేష్‌లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా సీపీఐ(ఎం) కార్మిక పోరాటాలను ప్రత్యక్ష మద్దతును ఇస్తున్నదని తెలిపారు. గతంలో జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొని కార్మికుల సమస్యల మీద పోరాడిం దన్నారు. దశరథ్ సీఐటీయూ నగర ఉపాధ్యక్షులుగా గతంలో పనిచేశారని, సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిస్తే అసెంబ్లీలో సైతం కార్మికుల పక్షాన పోరాడుతారన్నారు. కార్మికుల సమస్యలను రాష్ట్రంలోని ఏ రాజకీయ పార్టీ సైతం తమ మేనిఫెస్టోలో పెట్టలేదని కేవలం సీపీఐ(ఎం) మాత్రమే కాంట్రాక్ట్ కార్మికుల ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల మీద పోరాడుతామని, రెగ్యులరైజేషన్ కోసం అసెంబ్లీలో పోరాడుతామని మేనిఫెస్టోలో పెట్టారన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. అదేవిధంగా స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని ,అసంఘటిత రంగ కార్మికులు, ఆటో, హమాలీ, భవన నిర్మాణ కార్మికులు తదితర కార్మికుల సమస్యలను పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామని ముషీరాబాద్ నియోజకవర్గం లో ఉన్న కార్మికులందరూ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎం దశరథ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు సీపీఐ(ఎం)కే ఉంది



(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చింది కానీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన లో నగర అభివృద్ధి మురికివాడల అభివృద్ధి గురించి పట్టించుకున్నదా అని అన్నారు. గతంలో బిజెపి సైతం ఈ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించింది ఏరోజు ముషీరాబాద్ నియోజకవర్గంలోని మురికివాడల ప్రజల పేద ప్రజల సమస్యల పరిష్కారా నికి చేసిన దాఖలాలు లేవు అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా అని ముషీరాబాద్ నియోజకవర్గం లో మురికివాడల అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారానికి అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నది సీపీఐ(ఎం) అన్నారు. డ్రయినేజీ సమస్యలు రేషన్ కార్డు స్ట్రీట్ లైట్లు ఇండ్లు స్థలాల సమస్యలు అనేక సమస్యల మీద పోరాడిన చరిత్ర ఉందన్నారు. అందుకని ముషీరాబాద్ నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు సీపీఐ (ఎం)కే ఉందన్నారు. అభ్యర్థి దశరథ్ మాట్లాడుతూ. కవాడిగుడ డివిజన్ లో రోడ్లు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు అన్నారు. డివిజన్‌లోని తాల్లబస్తి, చిత్రాల నగర్, కొదండరెడ్డి నగర్, ఎల్ బి నగర్ తదితర బస్తీలు 30 సంవత్సరాల క్రితం ఎలా ఉన్నాయో ఇప్పుడు అలాగే ఉన్నాయి అన్నా రు. నిత్యం ప్రజలకోసం పోరాడే ఎర్రజెండా అభ్యర్థి అయిన నన్ను గెలిపించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తా..

కాంగ్రెస్ అభ్యర్థి సంతోష్ కుమార్



నవ తెలంగాణ-ఓయూ:

మెట్టుగూడ డివిజన్ రైల్వే ఉద్యోగుల అడ్డా అని మెట్టుగూడ డివిజన్‌లో సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంతోష్ కుమార్ గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్రలో అన్నారు. మెట్టుగూడ డివిజన్‌లో నిర్వహించిన పాదయాత్ర ఏపీ రైస్ అలుగడ్డ బావి నుండి మొదలై మెట్టుగూడ డివిజన్‌లోని బస్తీల్లో నిర్వహించారు. మాట్లాడుతూ ఇంటింటికి బీఆంఎస్ చేసిన అక్రమాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఎత్తిచూపుతూ కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ఇచ్చిన 6గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ తనను గెలిపించాలని కోరారు. స్థానికులు రైల్వే ఉద్యోగులు, రైళ్ల ప్రైవేటీకరణ అడ్డుకోవాలంటే తనకు ఓటు వేస్తే అడ్డుకుంటా పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట్ ఆదాం ఉమాదేవి, వెన్ను నర్సింగరావు, వైదుద్దీన్, జయరాజ్, భిన్న, బిల్లు, పృథ్వీరాజ్, శిల్పాచారి,కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మళ్లీ అధికారంలోకి వస్తాం..

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగిస్తాం
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

మళ్లీ అధికారంలోకి వస్తాం.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగిస్తామని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్‌లో కాచిబౌలి, గైదన్ బాగ్, నల్లగుట్ట టుబాకో బజార్, కటిక బస్తీ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్షం కురుస్తున్నా తన ప్రచారాన్ని కొనసాగించారు. అడుగడుగునా ప్రజలు మంత్రికి బ్రహ్మరథం పట్టారు. ఇండ్లపై నుండి పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళ హారతులు పట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో దేశంలోని ఎక్కడా లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. సొంత ఇల్లు లేని పేదల సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటి వరకు 70 వేల మందికి ఇండ్లను పంపిణీ చేశామని, మరో 30 వేల ఇండ్ల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. మళ్లీ మనమే అధికారంలోకి రాబోతున్నామని, సంక్షేమ పథకాలు అందని వారు బాధపడవద్దని, అందరికి అందజేస్తామని ప్రకటించారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.400లకు వంట గ్యాస్, రూ.15 లక్షలవరకు ఉచిత వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా రేషన్ ద్వారా సన్న బియ్యం కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. మంత్రి వెంట సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్ బీఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్‌లు అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, కిరణ్మయి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, కిషోర్, సత్యనారాయణ, రాజేష్, కోటేశ్వర్ గౌడ్, అరుణ్ భట్, దుబాయ్ శ్రీను, షఫీ సతీష్ తదితరులు ఉన్నారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

సాయి గార్డెన్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఓయూ

హబ్సీగూడ డివిజన్ సాయి గార్డెన్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సలివేరు శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, హబ్సీగూడ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ చారి, సోమిరెడ్డి, కాలేరు జే.నవీన్ పాల్గొన్నారు. సాయి గార్డెన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి కాలనీ వారి మద్దతు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన సాయి గార్డెన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు తమ పూర్తి మద్దతు ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఉంటుందన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాటాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ గడిచిన తొమ్మిది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం ఎంత అభివృద్ధి పథంలో నిలిచిందని అందరికీ తెలిసిన విషయమన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను కరపత్ర రూపంలో పంపిణీ చేస్తూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి గార్డెన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ఎంఐఎం, కాంగ్రెస్ నాయకులు..



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ నాయకత్వాన్ని బలపరుస్తూ గురువారం, ఎర్రగడ్డ డివిజన్ నేతాజీ నగర్ లో 50 మంది ఏఐఎంఐఎం, కాంగ్రెస్ పార్టీ నుండి మాగంటి గోపీనాథ్ సమక్షం లో బీఆర్ఎస్‌లో చేరారు. మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు బాబా భాయ్,వసీం భాయ్, నయీం భాయ్, అజారుద్దీన్, మజ్జు,సలీమ్ మాంపట్, ముజాహిద్, అజ్మత్ముషారఫ్, సలీమ్ ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు సంజీవ్ నాయకులు షరీఫ్ ఖురేషి, జావీద్ తధితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వారికే మా మద్దతు..



నవతెలంగాణ- బంజారాహిల్స్

రాష్ట్రంలో ఎలాంటి సదుపాయాలకు లేక చాలీచాలనీ వేతనాలతో పనిచేసుకున్న ప్రైవేట్ టీచర్లను ఆదుకోవాలని తెలంగాణ ప్రైవేట్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కార్తీక్ కోరారు. గురువారం సోమాజీ గూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 11 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 32 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, సుమారు 5లక్షల మంది ఉపాధ్యాయులు చదువులను చెబుతున్నారన్నారు. సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన పార్టీలకే తాము మద్దతు పలుకుతామన్నారు. ఈ అసోసియేషన్ అధ్యక్షులు మహదేవ్, నాయకులు అబ్దుల్ సమద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

- సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్





నవతెలంగాణ-ఓయూ:

రాష్ట్రంలో తమ సికింద్రాబాద్ నియోజకవర్గం వివిధ కులాలు, మతాల ప్రజల సహజీవనానికి దర్పణంగా నిలుస్తుందని, అందరినీ అక్కున చేర్చుకొని ఆదరించే తమ విధానాల పట్ల ప్రజల్లో అభిమానం పెరుగుతోందని, సికింద్రాబాద్‌లో తాము అన్ని వర్గాల ప్రజలతో సన్నిహితం ఏర్పాటు చేసుకొని నిరంతరం సేవలు అందిస్తున్నామని సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తార్నాక డివిజన్‌లో లాలాపేట ప్రాంతంలో పద్మారావు గౌడ్ గురువారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, నాయకులతో కలిసి ముమ్మరంగా పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. లాలాపేటలో కోట్ల రూపాయల ఖర్చుతో తాము చేపట్టిన పనులు కళ్ళెదుటే ఉన్నాయన్నారు. రోడ్డు విస్తరణ పూర్తయ్యిందని, కల్వర్టు విస్తరణ వల్ల వర్షాకాల ఇబ్బందులు తప్పాయని, అంతర్జాతీయ ప్రమాణాల స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పూర్తవుతోందని, ఆధునాతన హంగుల ఫంక్షన్ హాల్ నిర్మాణం తుది దశలో ఉందన్నారు. మంచి నీటి సరఫరా, విద్యుత్ సరఫరా నాణ్యతా లోపాల సమస్యలు పరిష్కరించామని తెలిపారు. లాలాపేట, రాం థియేటర్, లేబర్ అడ్డా, భజన సమాజం, వివేకానంద విగ్రహం, విద్యా మందిర్ స్కూల్, ఆర్య నగర్ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ నిర్వహించిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పద్మారావు గౌడ్‌కు స్థానికులు అడుగడుగునా స్వాగతం పలికారు.

బీఆర్ఎస్‌లో చేరిన తెదేపా డివిజన్ అధ్యక్షుడు

సీతాఫలమండీ డివిజన్ తెదేపా అధ్యక్షుడు జీవీ కృష్ణ నేతృత్వంలో తెదేపా కార్యకర్తలు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. లాలాపేట ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో నిలిచిన పద్మారావు గౌడ్‌ను జీవీ కృష్ణ నేతృత్వంలోని బృందం కలిసి బీఆర్ఎస్‌లో బేషరతుగా చేరేందుకు సిద్ధపడింది. వారిని సాదరంగా ఆహ్వానించిన పద్మారావు గౌడ్ పార్టీ ఖండువాలు కప్పి ఆహ్వానించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలిచే కృష్ణ తమ పార్టీలో చేరికతో పార్టీకి లాభం చేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

భారీ ఎత్తున కుల సంఘాల మద్దతు

సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్‌కు వివిధ కుల సంఘాలు, స్థానిక సంస్థలు బేషరతుగా మద్దతు తెలుపుతున్నాయి. బౌద్ధనగర్ గంగాపుత్ర సంఘం సమావేశం వారసిగూడలో జరిగింది. ఈ సమావేశంలో పద్మారావు గౌడ్‌కు అనుకూలంగా ప్రతినిధులు తీర్మానించి ఆయనను ఘనంగా సత్కరించారు. బౌద్ధనగర్ గంగాపుత్ర బీఆర్ఎస్ లో తెదేపా నాయకుడు గడప శ్రీను చేరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ నాయకత్వంలో పని చేయాలని రహమత్ నగర్ డివిజన్ ఏ.సుజాత, మీనా ఆధ్వర్యంలో రహమత్‌నగర్‌కు చెందిన మహిళలు మాగంటి గోపీనాథ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అభివృద్ధి పనులకు ఆకర్షితులై మాగంటి గోపీనాథ్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌లో చేరుతున్నామన్నారు. ఈసందర్భంగా మాగంటి గోపీనాథ్ 100 మంది మహిళలకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తప్పని సరిగా ఓటు హక్కు ని వినియోగించుకోవాలని దేశానికి నిజమైన నాయకుడు ఎంతో అవసరమాని సరైన వారిని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారు సుజాతా దేవి.ఎ,మూలా సుజాతా దేవి ,ఆర్గనైజింగ్.మహిళా ప్రెసిడెంట్ దనుజ, మీనా ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాయకులు కె నర్సింహారెడ్డి, నజీర్, అరుణ్, రాకేష్, శ్రీధర్ గడ్డం, చేపల కృష్ణ, రఘు, తరుణ్, విజయ్ కిరణ్, విఘ్నేష్, విశాల్, బల్వంత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

HMDA

శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

ఈవీఎంల ర్యాండమైజేషన్, కమిషనింగ్

వెంటనే పూర్తి చేయాలి



- జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దరిశెట్టి
- డీఆర్సీల సందర్శన

నవతెలంగాణ- సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధా రణ ఎన్నికల నిర్వహణలో భా గంగా ఈవీఎంల ర్యాండమైజేషన్, కమిషి నింగ్ వెంటనే పూర్తి చేయా లని అధికా రులను హైదరాబాద్ జిల్లా ఉప ఎన్ని కల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. గురువారం సనత్ నగర్, సికింద్రాబాద్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన డిఆర్సిలను సందర్శించి అక్కడ జరుగుతున్న ఈవీఎంల కమిషనింగును కలెక్టర్ తనిఖీ చేశారు. డిఆర్సీలలోని రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలు తూచా తప్పక పాటించా లాన్నారు. రాండమైజేషన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించాలన్నారు. ఈవీఎంల కమిషనింగ్ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. రాండమైజేషన్ ద్వారా ఏ పోలింగ్ కేంద్రానికి ఏ బ్యాలెట్ బాక్స్ కేటాయించబడిందో రాజకీయ పార్టీల ప్రతినిధులకు జాబితా ఇస్తారని, వాటిని పోలింగ్ రోజున సరిచూసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పేపర్లను బియూలకు ఎలా అంటిస్తున్నారో స్వయంగా పరిశీలించి తగిన సూచ నలు చేశారు. మాక్ పోలింగ్ కోసం ఈవీఎంల రాండమైజేషన్ తర్వాత ఓటింగ్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేయాలని మాక్ పోలింగ్ నిర్వహించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

మంగారి రాజేందర్ 'జింబో బహుముఖ ప్రజ్ఞాశాలి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

న్యాయవాదిగా న్యాయ మూర్తిగా వృత్తి గతంగా, కవిగా, కథా రచయితగా, అనువాద కునిగా ప్రవృత్తి గతంగా తెలుగు భాషకు విశేషమైన సేవలు అం దిస్తున్న మంగారి రాజేందర్ జింబో బహుముఖ ప్రజ్ఞాశాలి అని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. గురువారం పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళా మందిరం లో మంగారి రాజేందర్ ,నేను- నా రచనలు' శీర్షిక న తమ జీవితం సాహిత్య జీవితంపై ప్రసంగం చేశారు. కార్యక్రమంలో ఆచార్య శివారెడ్డి అధ్యక్షో పన్యాసం చేశారు. మంగారి రాజేం దర్ తన స్వీయ జీవితం గురించీ, రచనల గురిం చి వివరిస్తూ వేములవాడలో జన్మించానని, తన తండ్రే తనకు ఆదర్శమని తెలిపారు. మనిషిని మనిషిగా మలిచే విష యంలో సాహిత్యం దోహదపడుతుందని, సాహిత్యం సాధించే ప్రయోజనం అదేనని అన్నారు, న్యాయవాదిగా, న్యాయ మూర్తిగా సేవలు కొనసాగిస్తూనే చట్టాల గురించి, న్యాయ వ్యవస్థ గురించి అందరికీ తెలిసేలా వ్యాసాలు రచించానని, సాహిత్యంలో అవే అంశాలు కథా వస్తువులుగా చేసుకు న్నాన ని రాజేందర్ అన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగత ఉపన్యాసం చేస్తూ తెలుగు సాహిత్యంలో రావిశాస్త్రి తర్వాత రచన స్వభావం రీత్యా మంగారి రాజేందర్ గణనీయులన్నారు.

CHANGE OF NAME

I, ROOHI NEIL TRIVEDI, D/o. Dr. Neil Narendra Trivedi, R/o. H.No.6-3-903/A/1, F.No.402, Chimayi Residency, Street No.10, Somajiguda, Hyderabad-82, T.S., have changed my name from ROOHI TRIVEDI to ROOHI NEIL TRIVEDI for all future correspondence.

CHANGE OF NAME

I, GOVIND RAMKARAN VERMA, s/o Ramkaran Sundaram Verma, R/o 6-3-903/A/1, flat 101 chinmayi residency, Somajiguda, Hyderabad 500082, have changed my name from Ramkaranji Varma Govind to GOVIND RAMKARAN VERMA for all future correspondence.

FORMAT C-2

(for Political party to publish in website, News Papers, T.V.)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party: **Independent**

Name of Election: **General Assembly Elections-2023**

Name of State : **Telangana**

1	2	3	4		5	
S.No	Name of Candidate	Name of Constituency	Pending criminal cases		Details about cases of Conviction for criminal offenses	
			Name of court, case No & Status of the case	Sections of the acts concerned & brief description of offence	Name of court & date (s) of order (s)	Description of offence (s) & Panishment imposed
1.	**Saudagar Bhikam Praveen**	44-Malkajgiri Assembly Constituency	Hon'ble X M.M. Court at: Medchal, C.C.347/17 Pending	447,427, 506 R/w 34 of IPC (Allegation in the complaint was criminally trespassed, damaged, criminal intimidation.	NIL	NIL
2.			Hon'ble X M.M. Court at: Medchal, C.C. 1824/ 2019	448,427, 506 of IPC (allegation in the complaint was criminally trespassed, damaged and criminal intimidation.	NIL	NIL
3.			Hon'ble X M.M. Court, at: Medchal	120-B, 420 R/w 34 of IPC (allegation in the complaint was conspiracy cheating	NIL	NIL
4.			Hon'ble X M.M. Court, at: Medchal C.C.No. 1241 / 2022	447, 427, 504, 506 R/w 34 of IPC (allegation in the complaint was criminally trespassed, damaged, insult intended to provoke breach of the peace, criminal intimidation	NIL	NIL

In the case of election to council of states or election to Legislative Council by M.L.A.'s mention the election concerned in place of name of constituency.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: YENUGU SUDARSAN REDDY
S/o. Late SATTI REDDY, Aged about 46years,
H.No.2-16, Aushapur Village, Ghatkesar Mandal,
Medchal-Malkajgiri District, PIN-501301

Name of political party: BHARATIYA JANATA PARTY (BJP)

Name of Election: LEGISLATIVE ASSEMBLY. TELANGANA

*Name of Constituency: MEDCHAL ASSEMBLY (43)

I YENUGU SUDARSAN REDDY, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl.No	(A) Pending criminal cases		
	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B. Nagar	C.C.No.176/2017 Pending/Trial	447,427,379 IPC Trespass, Mischief Thift
2.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B.Nagar	Crime.No.639/2023 Pending/for filing Charge Sheet	452,427,504,506 r/w 34 IPC House trespass Mischief Criminal intimidation
3.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B.Nagar	C.C No.4719/2020 Pending/Notice	211 of AAE ACT, 171E OF IPC Bribery
4.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B.Nagar	C.C No.4031/2022 Pending/Notice	147,149,290,341,504 IPC Rioting V.liability Pubile nuisance.
5.	Hon,ble SC/ST COURT R.R.Dist. AT L.B.Nagar	S.C No.38/2019 Pending/Schudule	368,384,R/W.34IPC. 3(1),r,s,3,(2)(ua) of sc/ct act Kidnap Extortion, sc/st act
6.	Hon,ble SC/ST COURT R.R.Dist. AT L.B.Nagar	S.C No.223/2021 Pending/ Examination	188,506, 3(1),r,s,3,(2) ua) of sc/ct act Criminal Intimidation sc/st act

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of the Court & Date(s) of order(s)	Description of the offence(s) & Punishment imposed
	Nil	Nil

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావుతో కలిసి నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్, మదుమోమన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ నుంచి 50 మంది యువ వికాస్ పథకకానికి ఆకర్షతులై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

6 గ్యారంటీల పథకాలు నూరు సీట్ల లక్ష్యంగా పని చేస్తాం



- కూకట్‌పల్లి నియోజకవర్గం రోడ్ షోలో
- పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్‌కు మద్దతుగా బాలానగర్, మూసాపేటలలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు, ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పీజీ, పి.హెచ్.డిలు చదువుకున్న వారిని ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు కాసుకోమంటున్నా రన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టు పక్కల మొత్తం కేసీఆర్ కుటుంబం, వాళ్ళ అనుచరులు 10 వేల ఎకరాలు కబ్జా చేశారని, పేదలకు ఇండ్లు కట్టించేందుకు నగరం చుట్టూ పక్కల స్థలం లేదనే కేసీఆర్‌కు, కబ్జా చేయడానికి 10 వేల ఎకరాల స్థలం మాత్రం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఎవరు అడ్డం పడ్డ ఈసారీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా అని పేర్కొన్నారు. ఈ డిసెంబర్ 9వ తారీకున, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొని వస్తామని అలాగే ఆరు గ్యారంటీలు, నూరు సీట్లు లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో నిలిచేది కాంగ్రెస్.. గెలిచేది కాంగ్రెస్



- కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యలపై పోరాటమే ముఖ్యంగా, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి లకుమాదేవి సతి సమేతంగా అయ్యప్ప స్వామీ గుడిలో పూజలు చేసి నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని కూకట్‌పల్లి డివిజన్‌లో చేపట్టిన ప్రచారంలో భాగంగా ,పాద యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలికి అభినందిస్తున్నారని. అలాగే యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతకు మద్దతుగా తరలి కేసీఆర్ సర్కార్ చేతకాని తనాన్ని గురించి బండి రమేష్ మాట్లాడుతుంటే జనం చప్పట్లు కొట్టి అభినందించారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాననడం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, కేసీఆర్ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ పార్టీని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని పట్టుదలగా ఉన్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు నేరువేరుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించి టి.పి.సి.సి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టు ముక్కల వెంకటేశ్వరావు, నాగరాజు, మహిళా నాయకులు రమాదేవి, సరోజిని, కవిత రమేష్, మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ : వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 129- సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ నందు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టి నాడు భీడు బారిన భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ ని అన్నారు. షాపూర్ నగర్ రైతు బజార్ అభివృద్ధి కొరకై ఇప్పటికే 2.50 కోట్లతో రెండు భారీ షెడ్లు, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ వంటి సమస్యలకు నిధులు మంజూరయ్యాయని, అతి త్వరలో ఈ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలియజేశారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు మధుమోహన్, సిద్దిక్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: జీడిమెట్లలోని హమాలీ వర్కర్స్ యూనియన్ అడ్డా వద్ద గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతో హయాంలో కార్మికుల, కర్షకుల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముచ్చటగా మూడవసారి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీఐటీయూ జిల్లా నాయకులు లక్ష్మణ్, హమాలి సంఘ సభ్యులు బీరప్ప, స్వామి, దేవదానం తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట: అభివృద్ధి - సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీకి రెండు కండ్లని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా, భరోసాగా సీఎం కేసీఆర్ ఉంటున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ అన్నారు. గురువారం చింతల్ డివిజన్ పరిధి హెచ్ఎంటీ కాలనీలో జరిగిన సూర్యవంశం ఆరెకటిక సంఘం కుత్బుల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రాన్ని గణనీయమైన అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను మూడవ నెంబర్ పై కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు టి.చింతల్ అశోక్, పోకల్ కార్ మనోజ్ కుమార్, సుభాష్, కే.అశోక్, సుభాష్, మోహన్ లాల్, రాము, రాంజీ పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్న కృష్ణారావు



- మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్, బీజేపీ ఏనాడు కూడా ప్రజల సంక్షేమం గురించి ఆలోచించిన పాపాన పోలేదని అల్లాపూర్ డివిజన్‌లో కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ప్రజా ఆశీర్వాద ర్యాలీ సందర్భంగా అల్లాపూర్ డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబియా గౌసిద్దిన్‌తో కలిసి ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్‌లో ముస్లిం సోదరులు, హిందూ సోదరులు మతసామరస్యానికి ప్రతీకంగా నిలుస్తూ ఆదర్శంగా ఉన్నారన్నారు. అల్లాపూర్ డివిజన్‌లోని పదేండ్ల క్రితం వర్షం వస్తే రోడ్డు బురద మయంగా మారి ఎంతో అస్తవ్యస్తంగా ఉండేవని డ్రయినేజీ వ్యవస్థ సరిగా లేక ఒక మురికిగుంటలా మారేదని అన్నారు. దానిని పూర్తిగా ప్రక్షాళన చేసి నేడు అద్దాలు లాంటి రోడ్డు వేసి భూగర్భ పైప్‌లైన్‌తో సురక్షిత మంచినీరు అందించి నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి సంక్షేమ పథకాలతో నేడు ఆదర్శ నియోజకవర్గంగా మారిందంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వల్లనేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చేసుకుందామని తనను ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కేపీహెచ్‌బీ :కూకట్‌పల్లిలో కాంగ్రెస్ ప్రచారానికి వచ్చిన రేవంత్ రెడ్డి అసత్యమైన వ్యాఖ్యలు చేశాడని అవి నిరూపించినట్లయితే నేను దేనికైనా సిద్ధమేనని నిరూపించకపోతే రేవంత్ రెడ్డి ఏం చేస్తారని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. రేవంత్ రెడ్డి కూకట్‌పల్లికి వచ్చి అబద్దాల మాటలు మాట్లాడి వెళ్లిపోయే నాయకుడు నాయకుడేనా అన్నారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్‌తో కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు మహా పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో అడుగడుగునా ప్రజలు పూలతో శాలువాలతో సత్కరిస్తూ బ్రహ్మరథం పట్టారు. కార్యకర్తలు గులాబీ పాటలకు డ్యాన్సులు వేస్తూ పాదయాత్రను కొనసాగించారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సుభిషి గౌతమి అపార్ట్‌మెంట్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సందర్శించి, వారి సమస్యలు అడిగి తెలుసుకుని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో పాటు వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జోష్నా శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగించుకున్న 456 మంది

● ఎన్నికల అధికారి పులి సైదులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ఈసారి ఎన్నికల్లో వికలాంగులు, వృద్ధులు ఇంటి నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం వేసులు బాటు కల్పించింది. ముందుగా దరఖాస్తు చేసుకున్న 80 ఏండ్లు దాటిన వయోవృద్ధులకు, నడవలేని వికలాంగులకు ఎన్నికల అధికారి సమక్షంలో ఓటేసే సదుపాయాన్ని ఈసీ కల్పించింది. ఈ నేపథ్యంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఈనెల 21, 22 తేదీన, 80 ఏండ్లు పైబడి ఓటర్లకు, వికలాంగులుకు ఇంటింటికి వెళ్లి ఓటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 80 ఏండ్లు పైబడి ఓటర్లు 290 మంది, వికలాంగులు 166 మంది ఓటర్లు మొత్తం 456 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు కుత్బుల్లాపూర్ ఎన్నికల అధికారి పులి సైదులు తెలిపారు.

వంశీ ఎలక్ట్రికల్ డ్రై క్లీనర్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తులసి వనం కేటీఆర్ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వంశీ ఎలక్ట్రికల్ డ్రై క్లీనర్ షాప్‌ను గురువారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ రవి కిరణ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ మేయర్, కార్పొరేటర్, యువ నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఆనంద్ రెడ్డి యజమానులు వంశీ వారి కుటుంబ సభ్యులు మహేష్, కిరణ్, వీరా తదితరులు పాల్గొన్నారు.

అవయవదానం...ఇంకొకరికి జీవితం



● సీపీఐ కుత్బుల్లాపూర్ మండలం కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీపీఐ నాయకులు కుత్బుల్లాపూర్ మండలం కార్యదర్శి ఉమా మహేష్ అబ్బాయి " సిదర్ద్ ఆజాద్ " పుట్టిన రోజు సందర్భంగా వారి దంపతులు ఇద్దరు సీపీఐ మాజీ శాసనసభ్యుడు పల్లా వెంకటరెడ్డి, నాస్తిక సమాజం అధ్యక్షుడు జి.డి.సారయ్య, నాయకులు నర్సింగ్, యూసుఫ్‌ల సమక్షంలో వారి తదనంతరం శరీరాన్ని మెడికల్ కాలేజ్‌కి రాసి ఇస్తున్నట్లు అంగీకార పత్రంను ఇవ్వడం జరిగిందన్నారు.

గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం



● కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో, పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ, కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. మనందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, బస్తీ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ప్రజలకు సేవకుడిలా పని చేస్తా



● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, కె.పి. వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానాని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి తో కలిసి గాజులరామారం డివిజన్ పరిధిలోని రావి నారాయణ రెడ్డి నగర్, నరసింహ బస్తీ, బతుకమ్మ బండ, కట్ట మైసమ్మ బస్తీ, పోచమ్మ బస్తీ ,బండ నవాజ్ బస్తి, దేవేందర్ నగర్ ,రావి నారాయణరెడ్డి నగర్ 60 ఫీట్ రోడ్, ఆయా ప్రాంతాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 9 ఏండ్లలో నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో(ఆయా కాలనీల, బస్తీల) ప్రజలతో కలిసి రాజకీయాలకతీతంగా మౌలిక వసతులు కల్పించామన్నారు. అభివృద్ధిని ఆదరించి ప్రజలు తనను ఆశీర్వదించి (3 నెంబరు) కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రానున్న ఐదేండ్లలో మరింత ఉత్సాహంతో పనిచేస్తూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దొండేటి విజయరామరెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన యువకులు, మహిళలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం నిజాంపేట్ క్రైస్తవ పాస్టర్లు నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే కే.పి వివేకానంద్‌కే తమ మద్దతు ఉంటుందని ధనరాజ్ యాదవ్ సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అలాగే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న ఎన్నికలలో తమ నుండి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ కలిసికట్టుగా పనిచేసి ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అభివృద్ధిని కొనసాగించుకుంటామని నిజాంపేట్ పాస్టర్‌లు అందరు ఏకగ్రీవ తీర్మానం చేసారు.



గడపగడపకు తిరుగుతూ జోరుగా ప్రచారం

● కాంగ్రెస్ యువ నాయకులు కేపీ విశాల్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. పార్టీ అభ్యర్థి కోలన్ హన్మంత్ రెడ్డిని గెలిపించాలని హస్తం గుర్తుకు ఓటేయాలని నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, వీరస్వామినగర్‌లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కె.పి. విశాల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు, పెద్దలు కె.ఎం. ప్రతాప్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కె.పి. విశాల్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో ఉంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 26 కులాల వారిని ఓసీ నుంచి బీసీగా గుర్తించడానికి ప్రయత్నిస్తానన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ఇంటింటికీ తిరిగి వివరించారు. బీసీ బంధు పథకం కుత్బుల్లాపూర్ గ్రామంలో ఎవరికి ఇచ్చారో తెలుసుకోవాలన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉంటే పేదవారికి సంక్షేమ పథకాలను అందించాల్సి వస్తుందని, తెల్లరేషన్ కార్డులను రాకుండా చేశారన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని ఎమ్మెల్యే తండ్రి కబ్జా చేసి అమ్ముకోగా దానిని కబ్జాకు గురికాకుండా కాపాడి అప్పటి కాంగ్రెస్ పార్టీ హయాంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థాపింప చేశారన్నారు. దానిని ఇప్పుడు 24 గంటలు అందుబాటులో ఉండేలా ప్రయత్నిస్తాన న్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఇప్పుడు దానిని కూడా కుత్బుల్లాపూర్ గ్రామం నుంచి తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి కొలను హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార శ్రీనివాస్, నాయుడు, రమణ, నక్క ప్రకాష్, రషీద్, జయమ్మ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును ఆయన క్యాంప్ కార్యాలయంలో మెడికల్ షాపుల యజమానులు కలిశారు. ఈ సందర్భంగా వారు ఈ సార్వత్రిక ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు మాధవరం కృష్ణ రావుకి ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అలాగే కృష్ణారావు గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మెన్ మిద్దెల బాల్ రెడ్డి కార్యాలయంలో గురువారం జరిగిన శ్రీసత్యనారాయణ స్వామి వ్రతానికి హాజరై పూజలు చేశారు. బహదూర్ పల్లిలో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. అదే విధంగా సూరారంలో జరిగిన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ నాగరాజు యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, శివ యాదవ్, శివ, సంగోళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ
మేడ్చల్-ఉప్పల్
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

పీర్జాదీగూడ మేయర్ వెంకట్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదీగూడ మేయర్ జక్కా వెంకటర్‌రెడ్డి తన పట్ల అనుచితంగా ప్రవర్తించడాని కాంగ్రెస్ పార్టీ పీర్జాదీగూడ నగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రూ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జక్క వెంకట్ రెడ్డిపై మేడిపల్లి పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే గత ఆదివారం పీర్జాదీగూడ నగర పరిధిలోని ఏవీ ఇన్ఫో ప్రైడ్‌లోని 207 ప్లాట్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నగదు డంపు చేశారనే విశ్వసనీయ సమాచారంతో అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మేయర్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, అతడి అనుచరులు సాయి జగన్, వెంకటేష్ గౌడ్, శంకర్ రెడ్డి, జావీద్‌లు తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారాని శ్రీలత బద్రూ నాయక్ అదే రోజు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అభివృద్ధిపై బీఆర్ఎస్ నేతలను నిలదీయండి



- వరదలొస్తే అరచేతిలో ప్రజలు ప్రాణాలు
- డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి
- బీఆర్ఎస్‌పై విరుచుకుపడిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదీగూడ కార్పొరేషన్‌లో ఏం అభివృద్ధి చేశారని, మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్న బీఆర్ఎస్ నాయకులను నిలదీయండని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రజలకు సూచించారు. గురువారం పీర్జాదీగూడ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్వహించిన ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. పీర్జాదీగూడ కార్పొరేషన్‌లో అభివృద్ధి పేరునా అవినీతి రాజ్యమేలు తోందన్నారు. పార్కు స్థలాలు బహిరంగంగా వేలం పెట్టి అమ్ముతున్నారని విమర్శించారు. నాళాలు, కుంటలు కబ్జాకు గురికావడంతో వర్షం వస్తే కాలనీలన్నీ జలమయం అవుతున్నాయని మండిపడ్డారు. వర్ష కాలంలో ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతకాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రెండున్నర సంవత్సరాల క్రితం ఇక్కడి ముంపు ప్రాంతాల శాశ్వత పరిష్కారం కోసం రూపొందించిన ఎస్ఎన్డీపీ ప్రాజెక్టు పనులు 5 శాతం పూర్తి కాలేదన్నారు. దీనికి స్థానిక మేయర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీవో 59, 58 ద్వారా ఎంత మందికి న్యాయం జరిగిందో సమాధానం చెప్పాలన్నారు.

ప్రజా సంక్షేమం మరిచి సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యత..

ఈ ప్రాంత ప్రజల ఓట్లతో ఎన్నికైన మల్లారెడ్డి ప్రజా సంక్షేమాన్ని మరిచి సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో వేలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కావడానికి కారణం మల్లారెడ్డి మాత్రమేనని అన్నారు. సర్కారు జూనియర్, డిగ్రీ కళాశాలలు తీసుకు రావడంలో విఫలమైన మల్లారెడ్డి తనకు సొంత యూనివర్సిటీ తెచ్చుకున్నారని విమర్శించారు. డబుల్ ఇండ్లు ఇవ్వడంలో మల్లారెడ్డి పూర్తి స్థాయిలో విఫలమయ్యారని అన్నారు. దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలలో పారదర్శకత లేదన్నారు. కేవలం పార్టీ క్యాడర్‌కే ఇచ్చుకున్నారని వాపోయారు.

ప్రజా బలం ముందు మల్లారెడ్డి ధన బలం పని చెయ్యదు..

ప్రజా సమస్యలను గాలికోదిలిన మల్లారెడ్డి కేవలం ధనబలంతో గెలిచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మల్లారెడ్డి ఏ రోజు ప్రజా సేవ గురించి పట్టించుకోలేదన్నారు. ఈ ఎన్నికలు రాగానే కార్పొరేట్ రాజకీయాలు చేసేందుకు డబ్బు సంచులతో ఓట్లను కొనుగోలు చేయడానికి వస్తున్నాడని ఆరోపించారు. మల్లారెడ్డి రెడ్డి మాయ మాటలు ప్రజలు నమ్మె పరిస్థితులలో లేరని లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదీగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్, మహిళా అధ్యక్షురాలు శ్రీలత నాయక్, మీసాల నాయక్, దర్గా సుధకార్‌రెడ్డి, బొడిగే ఉదయ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వజ్రేష్ యాదవ్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-ఘట్కేసర్

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వదిలేసి యాదవ్ గెలుపు ఖాయమని ఔషాపూర్ 287 బూత్ ఇన్‌చార్జి డొంకని శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఔషాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపు ఖాయమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతుందన్నారు. ఓటర్లు చేతి గుర్తుకు ఓటేసి తోటకూర వదిలేష్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరికతో ఉన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఊట్కూరి బాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రమేష్, నాయకులు భాస్కర్‌గౌడ్, మధు యాదవ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు కట్టించే బాధ్యత మాదే



- మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-ఘట్‌కేసర్

ఎక్కడ చూసినా గతంలో కాంగ్రెస్ కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు కన్పిస్తున్నాయని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించే బాధ్యత తనదని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్ అన్నారు. గురువారం పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నారపల్లి, పోచారం, అన్నోజిగూడ యమ్నంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ కు రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి పాల్గొని మాట్లాడా రు. మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. కేసీఆర్ ఇస్తానన్నా 12శాతం ఏమైందని ప్రశ్నించారు. పేదల అందరికీ రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఆటో కార్మికులకి ఎడాదికి రూ.12వేలు అందజేస్తామని పేర్కొన్నారు. పదో తరగతి పాస్ అయిన ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటీ ఇప్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రి పెట్టి నిరుపేదలకి వైద్యం అందిస్తామన్నారు. కేసీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ నారపల్లి గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రజాప్రతిని ధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, ఎస్సీసెల్, బీసీసెల్, మైనార్టీసెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా లయన్ సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

ప్రముఖ వ్యాపార వేత్త, లయన్ సురేష్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో లయన్ బొజ్జ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు కమలానగర్ అసోసియేషన్ సభ్యులు, సంఘసేవకులు పలువురు వక్తలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు చేస్తున్న సేవలను అభినందించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, లయన్స్ జిల్లా గవర్నర్ కట్టంగూర్ హరీష్‌రెడ్డి, కృష్ణ ప్రసాద్, ఇన్నారెడ్డి కేసరి నరసింహా రెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, లయన్ ఏవీఆర్ దత్తు, నాగన్న, శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ కుమార్ యాదవ్, రవికుమార్ యాదవ్, ఎం ఎన్ చారి, బూడిద జనార్ధన్, కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, లయన్స్‌క్లబ్ సభ్యులు, సంఘసేవకులు తదితరులు పాల్గొన్నారు.

హస్తం గూటికి దర్గా దయాకర్‌రెడ్డి ప్రధాన అనుచరులు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్టార్ క్యాపెనర్ ఉన్న దర్గా దయాకర్ రెడ్డికి ఆయన అనుచరులు బిగ్ షాకిచ్చారు. చింతల నరసింహ రెడ్డి, కాటపాక కుమార్, పీర్జాదీగూడ నగర మాజీ అధ్యక్షుడు కొల్తూరి కుమార్, బొట్టుమంచి సునీల్, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణచారితో పాటు మరికొందరు బీఆర్ఎస్ నాయకులు గురువారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నా మల్లారెడ్డి దగ్గర గుర్తింపు లేకుండా పోయిందన్నారు. అవమానాలు ఎదుర్కోలేకనే పార్టీని వీడుతున్నామని తెలిపారు.

వీరి బాటలో మరికొందరు..

పీర్జాదీగూడ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు దర్గా దయాకర్‌రెడ్డి అనుచరులు కాంగ్రెస్‌లో చేరగా వారి బాటలోనే మరికొందరు ప్రధాన నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి బీఆర్ఎస్‌లో ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పోకడలే కారణమని తెలిపారు. కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, దర్గా సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com



బీఆర్ఎస్ నాయకుడు విజయ్ ముదిరాజ్‌కు శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ గురువారం సూర్య హాస్పిటల్‌కు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆవె వెంట డివిజన్ నాయకులు ఉన్నారు.
నవతెలంగాణ-కాప్రా

కబ్జాకు గురవుతున్న కస్టోడియన్ ల్యాండ్



నవతెలంగాణ-కాప్రా

కాప్రా రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్141, 151, 153లలో సుమారు 20 ఎకరా ల భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమణకు యత్నిస్తున్నారు. గత రెండు రోజులుగా రాత్రింబవళ్లు జేసీబీలతో స్థలాన్ని చదును చేస్తూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 70 ఎకరాల కస్టోడియం స్థలం కోర్టు పరిధిలో ఉంది. కబ్జాకు గురవుతున్న కస్టోడియం స్థలం విలువ సుమారు రూ.200 కోట్ల విలువ ఉంటుది. రెవెన్యూ అధికారులు అసెంబ్లీ ఎన్నికల వేళ బీజీగా ఉండడంతో కబ్జాదారులు ఇదే అదునుగా భావిస్తూ చదును పనులు చేస్తున్నారు. కాప్రాలోని సర్వేనెంబర్ 141లో 14 ఎకరాల 20 గుంటల కస్టోడియం స్థలాన్ని రాజు, ఇతరులు అక్టోబర్ 16న చదును చేస్తుండగా కాప్రా తహశీల్దార్ ఎండీ. మతీన్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా రెండు రోజులుగా సర్వే నెంబర్లు141, 151,153లలో సుమారు మరో 20 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు పనులు చేస్తు న్నారు. కబ్జాకు గురవుతున్న కస్టోడియన్ ల్యాండ్‌ను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

ల్యాండ్ మార్క్ రెస్టారెంట్‌ను ప్రారంభంచిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



నవతెలంగాణ-కాప్రా

కాప్రా పరిధిలోని ఎల్లారెడ్డి గూడలో అనిల్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాండ్ మార్క్ రెస్టారెంట్‌ను చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి, నాణ్యతతో కూడిన ఫుడ్‌ను అందజేయాలని సూచించారు.

ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, పోలీసులు విస్తృత్తంగా తనిఖీలు

- రూ.1,01,020 నగదు సీజ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, పోలీసులు విస్తృత్తంగా తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్ రూ. 1,01,020 నగదు సీజ్ చేయగా ఇప్పటి వరకు మొత్తం రూ. 4,03,04,470 నగదు సీజ్ చేశారు. పోలీస్ శాఖ నేతృత్వంలో రూ.98,54,087 నగదు సీజ్ చేయగా ఇప్పటివరకు రూ.62,23,70,622 నగదును సీజ్ చేశారు. 828 ఎఫ్.ఐ.ఆర్‌లు నమోదు చేశారు. 4624 లైసెన్స్ ఆయుదాలను డిపాజిట్ చేశారు. 1371 కేసులు నమోదుకాగా, 3680 బైండోవర్లు, 2387 నాన్ బెయిలబుల్ వారంట్ కేసులు నమోదు చేశారు. మొత్తం 6,576 వాల్ రైటింగ్ తొలగించగా, 86,951 పోస్టర్లను తొలగించారు. అనుమతి లేకుండా 2 సమావేశాలు నిర్వహించగా ఇప్పటివరకు మొత్తం 67 సమావేశాలు నిర్వహించారు. వాహనాల దుర్వినియోగంలో యాకత్పురా ఒకటి, ముషీరాబాద్ ఒక కేసు నమోదు చేశారు. అక్రమ మద్యం 236 లీటర్లను గురువారం సీజ్ చేశారు.

వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు

- బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్
- అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్‌లు, వీల్ చైర్‌ల ఏర్పాటు
- డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వికలాంగులకు పోలింగ్ రోజున అన్ని ఏర్పాట్లను కల్పిస్తున్నామని డిప్యూటీ డీఈఓ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్‌హాల్‌లో పీడబ్ల్యూడీ అసోసియేషన్‌లకు ఓటరు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ మాట్లాడుతూ.. హైదరాబాద్ జిల్లాలో 4,119 పోలింగ్ కేంద్రాల్లో వికలాంగులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. 15 నియోజకవర్గాల్లో వికలాంగుల కోసం ప్రత్యేకంగా థిమాటిక్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామ న్నారు. వికలాంగుల కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్‌లు, వీల్‌చైర్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటితో పాటు వికలాంగులకు ట్రాన్స్ పోర్ట్ నోడల్ ఆఫీసర్ ద్వారా వాహన సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన సాక్ష్యం యాప్ ద్వారా వాహన సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపారు. వికలాంగుల అసోసియేషన్లు ఈ సమాచారాన్ని తమ పరిధిలోని వికలాంగులకు తెలియజేయాలని తెలిపారు. వికలాంగులకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని 22 వేల మంది దివ్యాంగులు వంద శాతం ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మూగ, చెవిటి వారికి సైన్ లాంగ్వేజ్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్‌ను ముద్రిస్తున్నామని తెలిపారు. పోలింగ్ రోజు దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్స్‌కు సహాయం చేయడానికి ఎన్.సీ.సీ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్‌ల సహాయం తీసుకుంటామన్నారు. ఈ ఎన్నికల్లో హెూం ఓటింగ్ ద్వారా పీ.డబ్ల్యూ.డీ ఓటర్లకు ఓటు హక్కును నమోదు చేశామని తెలిపారు.

వికలాంగులు ఓటు వినియో గించుకునేందుకు విస్తృతస్థాయి ప్రచారం నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషన ల్ కమిషనర్లు చంద్రకాంత్ రెడ్డి, శ్రీవాత్స కోట, పీ.డీ. సౌజన్య, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పద్మజ, జాయింట్ కమిషనర్ మంగతాయారు ఉన్నారు.

రాష్ట్రంలో 30న భారీ బందోబస్తు

- ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కేంద్ర బలగాల మోహరింపు
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేసేందుకు పోలీస్ అధికారులు అన్ని చర్యలపై దృష్టి సారించారు. ఈ నెల 30న పోలింగ్ స్టేషన్ వద్ద స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాను మోహరిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా వేశారు. పాత నేరస్తుల కదలికలను ఆరా తీస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. సివిల్, టాస్క్‌ఫోర్స్, సీఏపీఎఫ్, స్పెషల్ ఫోర్సును ఉపయోగిస్తున్నారు. 28 మంది ఏసీపీలు, 7 డీసీపీ ర్యాంక్ అధికారులు ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తారు. 71మంది ఇన్‌స్పెక్టర్లు, 125 ఎస్ఐలు, 391 రూట్‌మోబైల్ టీమ్‌లతోపాటు 129 పెట్రోలింగ్, 220 బ్లూకోర్ట్ బృందాలే కాకుండా 122 ఇతర వాహనాలతో నిఘాను పటిష్టం చేస్తున్నారు. 45 స్టాటిక్ సర్వైలెన్స్, 45 ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలను ఉపయోగిస్తున్నారు. ఒకొక్క బృందంలో నలుగురు సభ్యులు ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా 144సెక్షన్‌ను అమల్లోకి తీసుకొచ్చారు.

ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ పూర్తి చేస్తాం : జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ తెలిపారు. అర్హులందరూ ఓటు వినియోగించుకునేలా అవగాహన కల్పించామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేలా పోలింగ్ రోజున అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 4,119 పోలింగ్ కేంద్రాల్లో వికలాంగులకు కావాల్సిన మౌలిక సదుపాయాలతో పాటు 15 నియోజకవర్గాల్లో వికలాంగుల కోసం ప్రత్యేకంగా థిమాటిక్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో వాహన సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలీలిపిలో బ్యాలెట్ పేపర్‌ను ముద్రిస్తున్నామని తెలిపారు. వికలాంగులకు, సీనియర్ సిటిజన్స్‌కు సహాయం చేయడానికి పోలీసులు, ఎన్.సీ.సీ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సహాయం అందిస్తారన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి : సీపీ

ఏదైనా సంఘటన చోటుచేసుకుంటే డయాల్ 100ద్వారా సమాచారం అందించాలని, వెంటనే పోలీసులు చేరుకుంటారని నగర సీపీ సందీప్ శాండిల్య తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో గురువారం కమిషనరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ సీపీ సందీప్ శాండిల్య తోపాటు ఇతర అధికారులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 30న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతతో పాటు తదితర అంశాలపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నామని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీపీ కోరారు. పోలింగ్ బూత్‌ల వద్ద మహిళా కానిస్టేబుళ్లు సైతం ఉటారని, మహిళలకు, వృద్ధులకు సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని, ఎవరైనా వదంతులు సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'ఒక్క అవకాశం ఇవ్వండి..ఉప్పల్‌ను అభివృద్ధి చేస్తా'



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే ఒక్క అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు కాలనీల ప్రజలకు బండారికి మద్దతు తెలిపారు. తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తానని భరోసానిచ్చారు. అందుకు కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సోమ శేకర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, పావనిరెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో పేదలకు ఎంతో మేలు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో ఎంతో మేలు చేకూ రుతుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్ కు మద్దతుగా ఆయన సతీమణి విజయలక్ష్మితో కలిసి ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఇంటింటికీ ప్రచారం చేస్తూ కేఎల్ఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరామ్‌రెడ్డి ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE Vth ADDL. DISTRICT JUDGE:: RANGA REDDY DIST. COURTS:: AT : L.B. NAGAR
O.S. No. 198 OF 2023

Between:
K. Indrasena Reddy .....Plaintiff
AND
K. Anasuya and Others ...Defendants

To
1. K. Anasuya, W/o late Narayana Reddy, Aged about 70 years, Occ: Housewife, R/o H.No.2-81/1, Moinmohalla, Shamshabad village and Mandal, Ranga Reddy District - 501218.
2. N. Swarna Kumari, W/o N. Karunakar Reddy, Aged about 57 years, Occ: Housewife, R/o Plot No.22, G.V Reddy Colony, Opp: Rythu Bazar, Alwal, Secunderabad - 500 010.
3. B. Kusuma Kumari, W/o B. Tirupati Reddy, Aged about 50 years, Occ: Housewife, R/o Plot No.67/P, H.No.7-761/2/4, Subhash Nagar, Quthbullapur, Jeedimetla, Hyderabad - 500 055.
4. N. Nanda Kishore, S/o N. Karunakar Reddy, Aged about 35 years, Occ: Nil, R/o Plot No.22, GV Reddy Colony, Opp: Rythu Bazar, Alwal, Secunderabad-10. .....Defendants

Take notice that the above mentioned Plaintiff filed above suit for Declaration and Recovery of possession in respect of house property bearing No. 2-81/1, admeasuring 265 Sq. Yards comprising 6 rooms 12x12, situated at Moin Mohalla, Shamshabad (V&M), R.R.Dist., and in respect of land admeasuring Ac. 0.39 Guntas in Sy. No. 103/37, situated at Shamshabad (M), R.R. Dist. The above case is posted for your appearance before this Hon'ble Court. Therefore, you are hereby shall appear before the above said Hon'ble Court on **11-12-2023 at 10.30 AM** either in person or through your counsel failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
G. Vasantha Rayudu,
K. Punyavathi
Advocates
Flat NO. 16, Surya Complex, Durganagar Colony, Panjagutta, Hyderabad-82. No. 9849145084
Counsel for Plaintiff

BEFORE THE HON XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
I.A No. 682 OF 2022
IN
O.S No. 81 OF 2021

BETWEEN :-
U.Sridhar (died as per Lrs)
U.Rahul and others .....Petitioners
And
Sri. L. Raju Goud and another .....Respondents

To
2. Sri L. Shiva Kumar Goud Late Ligaiah Goud, R/o 18-7-658/1//A/2, Shanthiniketan School Line, Chatrinaka, Hyderabad, Telangana
And
H.No. 18-7-658/2/A, Beside Shanthiniketan School, Chatrinaka, Hyderabad

Please take notice that Sri U.Rahul and others have filed I.A.No. 682/2022 in O.S No. 81/2021 before the Hon'ble XX Junior Civil Judge Court, City Civil Court at Hyderabad, praying the Hon'ble Court to permit the Petitioners to set aside the abatement orders to bring the legal heirs of Late U.Sridhar in the suit. The said I. A No. 682 of 2022 is posted on 4-12-2023 for notice to the Respondent No. 2 i.e. yourself. Therefore take notice that you are directed to appear before the said court on **04-12-2023 at 10:30 AM** and if you do not choose to appear before the said court on the said date, you will be set exparte and the matter will be decided on its merits.

(BY ORDER OF THE COURT)
K.SRINIVAS RAO
Advocate

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : SECUNDERABAD
O.S.NO.959 OF 2023

Between:-
1.Raj Kumar Gupta s/o Late Sri Babu Ram Gupta Aged 72 years, Occupation: Business
2.Rohit Gupta S/o.Raj Kumar Gupta Aged 46 years. Occupation: Business, Plaintiff 1 and 2 residents of Plot No.28, Radha Swamy Enclave, Near Bowenpally Market Yard, Sikh Village Road. Secunderabad-500009.
3.Smt Ruchie Gupta w/o Manuj Vangipurapu, aged 47 Years. Occupation: Pvt Service, resident of H.No1-75, NCC Nagarjuna Residency, VTC Gachibowli, Hyderabad-500032. .....Plaintiffs
AND
1.The Thasildhar Thirumalgherry Mandal, Sec'bad
2.All Concerned .....Defendants

To,
All Concerned

Please take notice that Plaintiffs filed the above suit against you for declaring them as the legal heirs of deceased **Smt. Suman Gupta** before the Hon'ble Court and the same is posted for your appearance on **04.12.2023.** If any person or persons have objections may appear before the Hon'ble Court either in person or through an Advocate on the said date. If you fail to appear in person or through Advocate, the same will be decided exparte.

//BY ORDER OF COURT//
Sd/-
SRINIVAS BAZAR
ADVOCATE
H.No.10-5-74/1, 2nd. Floor, Tukaramgate, North Lalaguda SECUNDERABAD - 500 017.
Mobile : 9848280996

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
I.A.No.298 of 2022
IN
L.G.O.P.No.369 of 2017

BETWEEN:
Smt.P. Suguna Rep. by her GPA Sri.P.M.Prakash S/o.Late Malla Rao .....Petitioner/Applicant
And
Smt.Battu Chandrakala and others .....Respondents/ Respondents

To,
Battu Krishna Reddy, S/o.not known to the Petitioner, R/o.3-225, Old Safilguda,R.K.Puram Post, Secunderabad-500056 ...Proposed Respondent No.5

Please take notice that the above I.A. is filed seeking orders of impleading the proposed Respondent No.5 herein and the same is posted on **02.01.2024 at 10:30.A.M.** for your appearance. Therefore you are hereby directed to appear in person or through pleader failing which you will be set exparte.

//BY ORDER OF THE COURT//
K.K.WAGHRAY
ALTAF-UR-REHMAN
SHASHANK GOEL
ADVOCATES
Counsel for Petitioners
H.No.6-3-596/63/A/1, Naveen Nagar Colony, Road No.1, Banjara Hills, Hyderabad 500 004
Ph: 9848027119

FORM NO.2
SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT, R.R.DISTRICT AT : L.B.NAGAR
O.S.NO. 574 OF 2023

BETWEEN:
Sri.Pramod Kumar Misra and others .....Plaintiffs
AND
The Tahsildar, Hayathnagar Mandal,Hayatnagar, R.R District, Telangana State and another .....Defendents

To
All Concerned

Whereas plaintiffs have instituted a suit against you for Declaration, praying the Hon'ble court to declare the plaintiffs are legal heirs/successors of the deceased Manju Misra in respect of the Suit Schedule Properties "A,B,C & D" i.e., A-H.No.1-4-423/A/4 on Plot No.226 in Sy.No.77,79,81 to 84, admeasuring 150 Sq.yards or 125.41 Sq.mtrs, Situated at Bhagawathi Enclave, Kothapet Village, Uppal Mandal, L.B.Nagar Municipality, Ranga Reddy District, B-Plot No.151 in Survey No.126/128, admeasuring 200 Sq.yards or 167.21 Sq.mtrs., C-Plot. No.152 in Survey No.126/128, admeasuring 272 Sq.yards or 227.41 Sq.mtrs., D-Plot No.153 in Survey No.126/128, admeasuring 269 Sq.yards or 224.90 Sq.mtrs., all are situated at Munaganoor Village, and Gram Panchayat, Hayatnagar Revenue Mandal, Ranga Reddy District, you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question on this the **14th day of December, 2023 at 10-30 clock**.

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
D.L.N.GOUD
ADVOCATE
11-18-50, Ground Floor, Sri Laxmi narsimha Swamy Nilayam,S.V Colony Road No.5, Bhagatsingh Nagar, Saroor Nagar, R.R.Dist-35

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD
OS.No.5637 of 2023

Between:
Smt. Tamma Krishna Veni & Ors ...Plaintiffs
AND
The Registrar of Births and Deaths & others ...Defendants

To
All Concerned

Please take notice that the Plaintiffs have filed a suit for declaring Tamma Jagannadha Reddy as Civil dead and to declare the Plaintiffs as his legal heirs. You are hereby directed to appear in person or through your counsel in case of any objections in the above suit on 18.01.2024 at 10.30 A.M before the Hon'ble II Junior Civil Judge, City Civil Court, City Civil Court, Hyderabad failing which the case will be decided in your absence.

By the order of the Court
B.Ravi Shankar
Advocate
305C, Pancom Business Center, Ameerpet X Road, Hyderabad

BEFORE THE HON XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
I.A No. 683 OF 2022
IN
O.S No. 81 OF 2021

BETWEEN :-
U.Sridhar (died as per Lrs)
U.Rahul and others .....Petitioners
And
Sri. L. Raju Goud and another .....Respondents

To
2. Sri L. Shiva Kumar Goud Late Ligaiah Goud, R/o 18-7-658/1//A/2, Shanthiniketan School Line, Chatrinaka, Hyderabad, Telangana
And
H.No. 18-7-658/2/A, Beside Shanthiniketan School, Chatrinaka, Hyderabad

Please take notice that Sri U.Rahul and others have filed I.A.No. 683/2022 in O.S No. 81/2021 before the Hon'ble XX Junior Civil Judge Court, City Civil Court at Hyderabad, praying the Hon'ble Court to permit the Petitioners to set aside the abatement orders to bring the legal heirs of Late U.Sridhar in the suit. The said I. A No. 683 of 2022 is posted on 4-12-2023 for notice to the Respondent No. 2 i.e. yourself. Therefore take notice that you are directed to appear before the said court on **04-12-2023 at 10:30 AM** and if you do not choose to appear before the said court on the said date, you will be set exparte and the matter will be decided on its merits.

(BY ORDER OF THE COURT)
K.SRINIVAS RAO
Advocate

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt.Miridoddi Navaneetha W/o.Miridoddi Gopal,** has approached M/s Shriram Finance Ltd, **Basheerbagh Branch, Hyderabad** for depositing her title deeds under registered **Gift Deed vide Doc.No.4109 of 2023 Dt:-10-04-2023** by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) Seven days** from today, failing which the loan amount will be sanctioned to **Smt.Miridoddi Navaneetha W/o Miridoddi Gopal** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of **Open Place,** in Sy No. 33/A admeasuring **242.00 Sq.yds** equivalent to 202.3 Sq.mtrs, Situated at Pudoor(Village & Municipality), Medhcal (Mandal), Medchal-Malkajgiri District Telangana and bounded as follows:
North : Open Place, **South :**Open Place, **East :** Road, **West :** Open Place of Miridoddi

For Nomos Vistas,
The Lawyers, Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad-29, Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE METROPOLITAIN SESSIONS JUDGE AT: NAMPALLY CRIMINAL COURTS
CRLRP.No. 80/2023
IN
Crl.M.P.No. 1063/2022
IN
CC.No. 770/2018

Between:
Mr. Y.V.V.V.S.JWALA, S/o. Y.V.Swamy, Aged about 38 Yrs Occ: Advocate, R/o.: H.No.:1-7-131/31, Harinagar,Musheerabad, Hyderabad-500020, Telangana. ...Petitioner/Accused No.4
AND
1. The Station House Officer, Police Station – Chikkadapally, Hyderabad. ...Complainant
2. K. Ganesh Kumar Reddy, S/o. K.Venkata Ramana Reddy, Age:29 yrs, R/o. Flat No.503, Narmada appartments, S.R. Nagar, Hyd. ...De-Facto Complainant ...Respondents

To,
K. Ganesh Kumar Reddy, S/o. K.Venkata Ramana Reddy, Age:29 yrs, R/o. Flat No.503, Narmada appartments, S.R. Nagar, Hyd.

Please take notice that the above said CRLRP is posted to Dt: 01-12-2023 for notice to the 2 nd Respondent. Therefore, please attend this Hon'ble Court on 01-12-2023 either in person or through your counsel failing which the Hon'ble Court will proceed ex-party and pass appropriate Orders.

BY ORDER OF THE COURT
S. Krishna Mohan
Counsel for the Petitioner
Plot. No.45, Road NO.4, Hanuman Nagar,Opp GSI Training Institute, Mansurabad,Hyd

---

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mrs. Masarath Begum, W/o Mohammed Jalaluddin,** aged about 41 Years Occ:-Housewife, R/o.H.No.3-10 Digwal Mandlam, Kohir Digwal, Digwal, Medak, Telangana State, has approached M/s Shriram Finance Ltd. Baseerbagh Branch, Hyderabad for depositing his title deeds Doct. No. 3717/2022 dated **09-06-2022** by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) seven days** from today, falling which the loan amount will be sanctioned to **Mrs. Masarath Begum, W/o Mohammed Jalaluddin,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the House bearing Municipal No.13-6-436/A/36/C/1, admeasuring 171 Sq.Yds or its equivalent to 142.97 Sq.Mtrs, situated at Indira Nagar, Khader Bagh, Hyderabad, Telangana State and Bounded as follows:
North: Neighbour's House
South: 150 Wide Road
East: Passage for Back Side House, **West:** Neighbour's House.

For Nomos Vistas,
The Lawyers, Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad-29, Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE:: CUM XIV M.M. R.R.DIST: AT: HAYATHNAGAR
O.S.No 821 OF 2023

Between:
Telkapally Vidyashanker & Another ...Plaintiffs
AND
All Concerned ... Defendants

The General public here by informed that my clients Telkapally Vidyashanker, Telkapally Rama Krishna and Telkapally Sridevi filed a suit for Declaration to Declare that they are the legal heirs of Smt. Telkapally Sarojamma W/o. Telkapally Narsimhaiah to succeed the property bearing house Plot bearing No.29 admeasuring 252 Sq.yards, or 210 Sq.mtrs in Sy.No. 201/1 and 2 situated at Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District under L.B.Nagar Municipality, that if any body is having any objection they can appear before the Hon'ble Prl.Junior Civil Judge cum XIV M.M. Ranga Reddy District at Hayathnagar, either in person or through an Advocate duly instructed by you, on the 29-11-2023 at 10-30 A.M to file your objections if any, Otherwise the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
(P.RAJESWARA RAO)
ADVOCATE
Plot No. 283/A, Pashanthnagar, Vanasthalipuram, Hyderabad -070

10

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

రూ.4కోట్ల 38లక్షల 28వేల 261 నగదు సీజ్

- సీఐ జలంధర్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి నేటి వరకూ వాహనాల తనిఖీల్లో నాలుగు కోట్ల 38 లక్షల 28 వేల 261 రూపాయల్ని సీజ్ చేసినట్లు వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ వాహనాల తనీఖీల్లో పట్టుబడ్డ నగదుకు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలను చూపించకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈనెల 30న పోలింగ్‌లోపు వాహనాల తనిఖీలను ముమ్మరం చేసి, అక్రమంగా తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకోవడానికి పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేసినట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలియజేశారు.

బీఆర్ఎస్‌తోనే మైనార్టీలకు రక్షణ : సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - హయత్ నగర్

మైనార్టీలకు పూర్తి రక్షణ బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎల్బీనగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు పరిష్కరించామని అన్నారు. మరోసారి తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా అని హామీ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల గురించి చెప్పుకోవడానికి ఏమి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, జగదీష్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, రాంకోటి, ఆనంద్ యాదవ్, చంద్రారెడ్డి, నరహరిశెట్టి, పారంద నర్సింహ, బాలరాజు, రామాచారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి కాల్వలు నిర్మించాం



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో వరద నీటి కాల్వలు నిర్మించినట్లు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని శాతవాహన, కాకతీ, బ్యాంక్, ప్రగతి నగర్, నవోదయ కాలనీల్లో, ఎస్.బి.హెచ్.వెంచర్ 1 మరియు 2లో గురువారం సీనియర్ సిటీజన్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడారు. గతంలో చిన్నపాటి వర్షానికే కాలనీలు జలమయం కావడం జరిగేదన్నారు. ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయో తనకు తెలుసు అని చెప్పారు. ఇప్పుడు కొత్తగా వచ్చే నాయకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి, తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు మేక రాజశేఖర్ రెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధు సాగర్, మాజీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, తిలక్ రావు, రాకేశ్ ఠాగూర్, వెంకట్ రెడ్డి, ఆశిష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ టీచర్స్ కాలనీ, చైతన్య నగర్‌లలో గురువారం ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గడప గడపకూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టం శివ యాదవ్, టీచర్స్ కాలనీ అధ్యక్షుడు సామ బుచ్చిరెడ్డి, శివ ముదిరాజ్, దిలీప్ రెడ్డి, సాయి రెడ్డి, శ్రీధర్,



మురళి, రాజు, సతీష్, సక్కుబాయి పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంతోష్‌నగర్



ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సీనియర్ నాయకులు వింజమూరి రాఘవాచారి ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, పలు బస్తీలలో గురువారం కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, నర్సింగ్ రావు కుర్మగూడ డివిజన్ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, హర్బాజ్, మహమ్మద్ అజాజ్, డివిజన్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలీం ఖాజా తదితరులు పాల్గొన్నారు.

'అవినీతి పాలనకు స్వస్తి చెప్పాలి'

నవతెలంగాణ - వనస్థలిపురం

ఈ ఎన్నికలు మలుపు తిప్పే ఎన్నికలని, అవినీతి, అరాచక, అక్రమ పరిపాలనకు స్వస్తి చెప్పాలని తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. గురువారం వనస్థలిపురం డివిజన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎల్బీ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ధరణి పేరు మీద జరిగే దగా వేరే ఎవరికీ తెలియదని, నిజాం కాలంలో ఇంత నిర్బంధం ఉందో లేదో గాని ఇప్పుడు ఈ కేసీఆర్ పాలనలో అంతకంటే ఎక్కువగా ఉందన్నారు. మధు యాష్కీని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరీపై ఉందన్నారు. మధు యాష్కీ గౌడ్ మాట్లా డుతూ..సెటిల్ అనే పదం రాజ్యాంగ వ్యతిరేక పదమన్నారు. అది దేశాన్ని సృష్టించే పదం అన్నారు. తెలంగాణలో ఆత్మగౌరవంగా బతుకుదాం.. ఇక్కడ బెదిరింపులకు తావులేదన్నారు. మోసపూరిత రాజకీయాలు చేస్తున్న వారిని ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జెక్కిడి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలను ఓడించండి

- కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

నవతెలంగాణ - ఎల్బీనగర్

మలక్ పేట్‌లో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించాలని మలక్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన సైదాబాద్ డివిజన్‌లోని దర్గా, శంకేశ్వర్‌బజార్, సాయిరామ్ కాలనీ, ఎస్‌బీహెచ్ ఏ, బీ, పద్మావతి కళ్యాణ మండపం, జీఏ1,2 కాలనీలు, పిల్లిగుడెసలలో పాదయాత్ర



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఓట్లను చీల్చి ఎంఐఎంకు లాభం చేకూర్చేందుకే పోటీ చేస్తున్నాయని ఆరోపించారు. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలని రాష్ట్రమంతా కోరుకుంటుందని, మలక్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి, నాయకులు గంట కృష్ణ, మదన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల పరిశీలన

నవతెలంగాణ - ఎల్బీనగర్

సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంలను సిద్ధం చేశారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి ఎస్. పంకజ ఆధ్వర్యంలో గురువారం జనరల్ ఆబ్జర్వర్ ఐఏఎస్ అధికారి శ్రీ రామ్ కుమార్ సథురప్పన్ ఈవీఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ రవీందర్ కుమార్, ఏఆర్వోఓ అరుణ కుమారి, దశరథ్, బి. సునీత, నోడల్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



11
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్ పూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన సీఎం కేసీఆర్‌ను ఆర్కేపురం డివిజన్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు, యువ నాయకులు శ్యామ్ సుందర్ గుప్త మర్యాదపూర్వకంగా కలిశారు.

నవతెలంగాణ - చైతన్యపురి

అభివృద్ధి కోసం మంచిరెడ్డిని గెలిపించాలి



• దండెం రాంరెడ్డి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి కోరారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని ఐదో వార్డులో దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయం చేసిందని అన్నారు. ఈ ప్రచారంలో 7వ వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ చెరుకూరి రేణుక జగన్, సౌండ్ శ్రీను, సువర్ణ, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మంచిరెడ్డిని గెలిపించాలని ప్రచారం

కాంగ్రెస్‌ను ఓడిద్దాం-అభివృద్ధిని సాధిద్దాం అనే నినాదంతో బీఆర్ఎస్ నాయకురాలు మంచి రెడ్డి మౌనిక గురువారం మండలంలోని బాటసింగారం గ్రామంలో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో సర్పంచ్ ఎర్రవల్లి లతశ్రీ గౌరీ శంకరాచారి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.





వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో వైద్య శిబిరం

- సీఐ జలంధర్ రెడ్డి

నవతెలంగాణ - వనస్థలిపురం

ప్రస్తుతం ఎన్నికల సమయంలో సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ప్రగ్మ హాస్పిటల్ సౌజన్యంతో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలియజేశారు. ప్రగ్మ హాస్పిటల్ చైర్మన్ వంశీ మోహన్ ఆధ్వర్యంలో ఆర్ ఎం ఓ డాక్టర్ రవికుమార్, డాక్టర్ మదలాల్, డాక్టర్ కార్తీక్ రెడ్డిలు..80 మంది సిబ్బందికి బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేసినట్లు వివరించారు. తన కింద సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే తాను ప్రజలకు తగిన న్యాయం చేయగలను అని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఎస్ఐలు మాధవరెడ్డి, జగన్, నర్సింగ్ రాథోడ్, రవి, పరమేష్, జీఎం శ్రీనివాస్, ఏజీఎం సంతోష్ కుమార్, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల
పేద జంటకు పెండ్లి

• సాయి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
మంగళ సూత్రాలు అందజేసిన గుండా మల్లయ్య

నవతెలంగాణ- ఎల్బీనగర్

సాయి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలైన దివ్యాంగులు సైదులు, హైమావతిలకు గురువారం దిల్‌సుఖ్ నగర్‌లోని సాయి సంస్థాన్‌లో ఉచిత వివాహం జరిపించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు ట్రస్ట్ చైర్మన్ గుండా మల్లయ్య మంగళ సూత్రాలు, పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ దివ్యాంగ పేదలకు అండగా నిలిచి, ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తర్వాత నూతన దంపతులకు, బంధుమిత్రులకు సంస్థ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి శంకర్ రావు, కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఆస్తులను పెంచుకోవడంపైనే కేసీఆర్ దృష్టి

• ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



నవతెలంగాణ -వనస్థలిపురం

నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినా దంతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇప్పుడు.. ఆ సంగతి మరచిపోయి తమ కుటుంబ ఆస్తులను పెంచుకోవడంపైనే దృష్టి సారించారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. వనస్థలిపురంలో గురువారం నిర్వహించిన కమ్మ వారి ఆత్మీయ సమ్మేళనానికి సామ రంగారెడ్డితో కలసి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అవినీతి రహిత పాలన కోసం అందరికీ అందుబాటులో ఉండే బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించ డానికి ఎల్బీనగర్ ప్రజలంతా సిద్ధంగా ఉన్నార న్నారు. సీఎం కేసీఆర్ తమ జేబులు నింపుకోవ డానికి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రాజెక్టులు నిర్మిస్తూ.. తెలంగాణ ప్రజల జీవి తాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపిం చారు. ఈ సమావేశంలో వనస్థలిపురం డివిజన్ బీజేపీ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, ఎల్బీనగర్ బీజేపీ ఎన్నికల ఇంచార్జి, కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు, మల్లు స్వరాజ్యం కూతురు పాతూరి అరుణ పాల్గొన్నారు.

నవతెలంగాణ -వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీ వోస్ కాలనీలో ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గురువారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సామ రంగారెడ్డి స్థానికుడిగా ఉంటూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడని తెలిపారు.



నవతెలంగాణ - హయత్ నగర్



హయత్ నగర్ డివిజన్ శుభోదయ కాలనీ లో బీఆర్ఎస్ నాయకులు నర్సింహతో కలిసి 50మంది గురువారం కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామరంగారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.


బీఆర్ఎస్, కాంగ్రెస్ దోపిడీ రాజ్యాం పోవాలి..

ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల దోపిడీ రాజ్యం పోవాలని బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. గురువారం మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో ఆ డివిజన్ కార్పొరేటర్‌తో ఆయన వాకర్స్‌ను కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు అనే ఆయుధంతో బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. వారి వెంట డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్ తదితరులు ఉన్నారు.



- కుల సంఘాల ప్రాతిపదికన ఓట్లు పొందేలా ఎత్తుగడ
- ప్రధాన పార్టీల అభ్యర్థుల మంతనాలు, దావత్‌లు, నజారానాలతో ఓటర్లకు గాలం

కులాలే టార్గెట్..



ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సామాజిక తరగతులపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ పెట్టాయి. గంపగుత్తగా ఓట్లు దండుకునేందుకు కుల సంఘాలపై కన్నేశారని చెప్పవచ్చు. ఆయా సామాజిక తరగతులను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు జోరందుకున్నాయి.పోటీలో నిలిచిన అభ్యర్థులు..కుల సంఘాల, ఇతర ప్రజా సంఘాల నాయకులను కలుస్తూ మద్దతు కోరుతున్నారు. అంతేకాదు ఆత్మీయ సమ్మేళనాల పేరుతో కాలనీల్లో, వివిధ ఫంక్షన్ హాళ్లలో సమావేశాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుల సంఘాలపై దృష్టి సారిస్తున్నాయి. ప్యాకేజీలు, నజరానాలు అందజేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

నవతెలంగాణ - హయత్ నగర్

ఉమ్మడి కుటుంబాలపై ఆరా..

ఉమ్మడి కుటుంబాల తోపాటు ఉద్యోగులు, వ్యాపారులు నిర్వహించే వారిపై ఆయా పార్టీల అభ్యర్థులకు చెందిన వ్యక్తులు స్వయంగా, ఫోన్ల ద్వారా మాట్లాడుతూ ఆయా కుటుంబాలకు చెందిన గంపగుత్తగా ఓట్లు తమకే వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా పలువురిని పార్టీలో చేరే విధంగా చొరవ చూపి, ఈ సారి తటస్థ ఓటర్లను ఆకట్టుకోవడానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని చెప్పవచ్చు. ఎవరు చెబితే ఓటరు కుటుంబం తమ వైపు మల్లుతుందో తెలుసుకుని మరి మాట్లాడిస్తున్నారు.

ఓటు మాట కోసం దావత్‌లు..

మహిళ సంఘాలు, కుల సంఘాలతో అభ్యర్థులు మాట తీసుకునేలా సభలు, సమావేశాలు, దావత్ లు నిర్వహిస్తున్నారు. ఓట్లు తమకే పడతాయని అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రాజకీయాలకు దూరంగా ఉండే ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఇతర రంగాల్లోని కుటుంబాలపై ఆరా తీస్తున్నారు. ఇప్పటి వరకు ఎల్బీనగర్‌లో మూడు సార్లు ఎన్నికలు జరగ్గా.. రెండు సార్లు రెడ్డి, ఒక సారి బీసీ నేతలు గెలుపొందారు. ఈసారి ప్రధాన పార్టీల నుండి ఇద్దరు రెడ్లు, ఒకరు బీసీ అభ్యర్థులు బరిలో ఉన్నారు. కుల రాజకీయాల్లో ఎవరిది పైచేయి అవుతుందో మరి.

కుల సంఘాలను ఆకట్టుకోవడంలో బీఆర్ఎస్ ముందు..

ఓటరు నాడీ తెలుసుకోవడంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందంజలో ఉన్నాడని చెప్పవచ్చు. విభజించి పాలించు అనే నానుడితో ప్రతి ఎన్నికల సమయంలో అన్ని కులాలకు గాలం వేస్తూ ఓట్లు దండుకుంటున్నారు. ఎస్సీలకు దళిత బంధు, బీసీలకు లక్ష రూపాయల రుణ సాయం, చేపలు, గొర్రెలు పంపిణీ చేయడం.. తెలంగాణ వచ్చిన మొదట్లోనే దళిత ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి మాట తప్పినట్లు ప్రతి పక్షాలు సైతం ప్రధాన ఎన్నికల అస్త్రాలుగా వాడుకున్నాయి. కుల సంఘాలకు సంక్షేమ భవనాల నిర్మాణం లాంటి తదితర పథకాలతో కూడా ఎల్బీనగర్ బీఆర్ఎస్ నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి బరిలో ఉన్నారు. ఈసారి కూడా వారి ఓట్లను పొందుతారో లేదో చూడాలి మరి.

రెడ్ల కాంగ్రెస్ కొంత బీసీ గళం ఫలిస్తుందా..?

కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్ల పార్టీ అనే ముద్ర ఉన్నది. కానీ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌లో ఉన్న కొందరు బీసీ సీనియర్ నేతలు..బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని పట్టుబట్టాయి. దీంతో 22సీట్లు కేటాయించగా, ఎస్సీ, బీసీ, ఎస్టీ సబ్ ప్లాన్, ఎంబీసీ మంత్రి కేటాయిస్తానని మేనీఫెస్టోలో పెట్టారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మధు యాష్కీ గౌడ్ బరిలో ఉన్నారు. గతంలో పనిచేయని బీసీ వాదం ఈ సారి పనిచేస్తుందా వేచిచూడాలి.

బీసీ ముఖ్యమంత్రి పేరుతో బీజేపీ గాలం..

బీసీలను ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడం, 30ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణకు సహకరించడం, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ప్రకటించడం లాంటివి బీజేపీ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి పెట్టింది. ఎల్బీనగర్‌లో జనసేన బలపర్చిన బీజేపీ అభ్యర్థిగా సామ రంగారెడ్డి బరిలో ఉన్నారు. ప్రధాన పార్టీలు ఈ ఎన్నికల్లో కులాల నినాదంతో ప్రచారంలో సాగుతున్నాయి. మూడు పార్టీల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత బీజేపీ కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి కులాల ప్రచారంలో ఎవరు విజేతలు అవుతారో డిసెంబర్ 3న తెలుస్తుంది.



పగడాల యాదయ్యను గెలిపించండి

- జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నిరంతరం ప్రజా, కార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగాల్ల భాస్కర్ కోరారు. తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ తుర్కయంజాల్ కమ్మగూడ, రాగన్నగూడ, ఇంజాపూర్, తొర్రూర్, మునగనూర్, కోహెడ, మరియు సంఫీ గ్రామాల్లో వీధి వీధిన తిరుగుతూ పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తాలో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ సీపీఎం కన్వీనర్ డి.కిషన్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కాడిగళ్ళ భాస్కర్ మాట్లాడారు. అను నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం పార్టీని ప్రజలందరూ ఆదరించాలన్నారు. విలువైన ఓట్లను ప్రజల కోసం పనిచేసే పగడాల యాదయ్యకు వేయాలని కోరారు. తుర్కయంజాల్ లాంటి పట్టణ ప్రాంతంలో అనేక మంది ప్రజలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపైన పోరాటాలు చేసిన చరిత్ర సీపీఎం పార్టీకి ఉందని గుర్తుచేశారు. భవిష్యత్‌లో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే.. ప్రజల కోసం పనిచేసే వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల నరసింహ, అలంపల్లి నరసింహ, సిహెచ్ జంగయ్య, కే జగన్, పి అంజయ్య, కీసర నర్సిరెడ్డి, అల్వాల రవికుమార్, సీపీఎం మున్సిపల్ నాయకులు ఏం సత్యనారాయణ, ఇఖ్బారి భాస్కర్, కొండిగారి శంకర్, జె ఆశీర్వాదం, ఎన్ యాదయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుమలత, శారద, వరలక్ష్మి, ప్రజానాట్యమండలి కళాకారులు శారద, రాజు, గణేష్, నాయకులు బుగ్గరాములు, చంటీ, కృష్ణ, శంకరయ్య, మాల్యాద్రి, శ్రీనివాసులు, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కెఎల్ఆర్‌ను మెజార్టీతో గెలిపించండి'

- రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడి



నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి(కెఎల్ఆర్)ని అధిక మెజార్టీతో గెలిపించాలని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి కోరారు. మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, మైత్రి పురం కాలనీల్లో గురువారం కార్యకర్తలతో కలిసి ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తుంటే మంచి స్పందన వస్తోందని హర్షం వ్యక్తం చేశారు. హస్తం గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యే అభ్యర్థి కెఎల్ఆర్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం, మాజీ మహిళ అధ్యక్షురాలు గంగమ్మ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతాయని మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు తమలపాకుల హర్షలత అన్నారు. గురువారం ఆర్కేపురం పరిధిలోని అల్కాపురి, యాదవ్ నగర్ కాలనీలలో మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శకుంతల, సోని, శిరీషా చౌదరి, నిర్మలారెడ్డి, సుచరిత చౌదరి, నాగవల్లి, ప్రేమావతి తదితరులు పాల్గొన్నారు.

'మహేశ్వరంలో సబితమ్మ గెలుపు తథ్యం'

నవతెలంగాణ - మీర్ పేట్



మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపు తథ్యమని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ప్రజా ఆశీర్వాద సభకు మీర్ పేట్ కార్పొరేషన్ నుండి ప్రజలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. వేల కోట్ల రూపాయలు వెచ్చించి మహేశ్వరం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో సబితమ్మను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు్తలు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఇండ్లు నిర్మించారు'

నవతెలంగాణ - చైతన్యపురి



కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణలో డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పూరందేశ్వరి అన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలోని ఆర్కేపురంలో బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కు మద్ద తుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దళితబంధులో అవినీతి జరుగుతోందని స్వయంగా కేసీఆర్ ఒప్పుకున్నారని ఆరోపించారు. తెలంగాణలో మార్పు అవసరం..అందుకే ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ఆర్కేపురం కార్పొరేటర్ రాధా ధీరజ్, పిట్ట ఉపేందర్ రెడ్డి, రాములు యాదవ్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ చలాన్లతో ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతున్నారు..

నవతెలంగాణ - మీర్‌పేట్

ట్రాఫిక్ చలాన్లతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతుందని మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆటో డ్రైవర్లు శ్రీరాములు యాదవ్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రాగానే ఆటోవాలాలకు ఉచితంగా పీఎం ప్రమాదబీమా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చేవ్వ శ్రవణ్, ముఖేష్, ఆటో డ్రైవర్స్ శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

కారు గుర్తు పై ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

- మాధవరం రోజదేవి రంగారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోనీ వివేకానంద నగర్ కాలనీలో, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీ సతీమణి అరికపూడి శ్యామల దేవి, తనయుడు పృథ్వీ గాంధీ, తనయ ప్రణిత గాంధీ, ఆమె కోడలు డాక్టర్ భార్గవితో కలిసి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీ గెలుపుకై, ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రం అందజేశారు. కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీని గెలిపించాలని కాలనీ వాసులను, డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'బీసీ ఆత్మగౌరవ సభ ' విజయవంతం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రామ్ లీలా మైదానంలో బీసీ ఆత్మగౌరవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ నయా నిజాం కేసీఆర్ నిరంకుశ పాలనకు ఈనెల 30వ తేదీన ముగింపు పలుకుదాం అన్నారు. కుటుంబ పాలనను అంతమొందించి, సకల జనుల సౌభాగ్య తెలంగాణను సాధిద్దాం అని అన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి అవుతాడని, బీజేపీ గెలిస్తే ఒక బీసీ బిడ్డ సీఎం అవుతాడని అన్నారు. బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బీజేపీకి ఓటేయండి, కేసీఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయండి అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీశైలం గౌడ్‌ని భారీ మెజారిటీతో గెలిపించండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆల భాస్కర్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడి డా.ఎస్ మల్లారెడ్డి, ఓబీసీ నాయకులు నందనం దివాకర్, పత్తి రఘుపతి, లక్ష్మణ్, భానుచందర్, బావిగడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్



- మాజీ డీసీసీ అధ్యక్షులు కె. యం. ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

శాసనసభ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచార సామాగ్రితో కూడిన కిట్ బ్యాగ్‌లను బూత్‌ల వారీగా 132 జీడిమెట్ల డివిజన్ కో ఆర్డినేటర్లకు అందించిన రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు, పెద్దలు కె.ఎం. ప్రతాప్. ఈ సందర్భంగా కె.ఎం. ప్రతాప్‌గారు మాట్లాడుతూ బూత్ స్థాయిలో డెలిగేట్స్ ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించాలన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎన్నికల ప్రచారం ఎలా చేయాలో డెలిగేట్లకు దిశా నిర్దేశం చేశారు. అందరూ సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా సిరికొండ శ్రీనివాస చారి



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడి ఎన్నిక గురువారం జరిగినట్లు బీసీ సంఘం నాయకులు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా సిరికొండ శ్రీనివాస చారి ఎన్నికైనట్లు ఆయనకు బీసీ సం క్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. సిరికొండ శ్రీనివాస్ నాలుగు దశాబ్దాలుగా బీసీ ఉద్యమాలలో వరంగల్ సామాజిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని బీసీ సంఘం నాయకులు తెలిపారు.

హస్తం అన్ని వర్గాల ప్రజల నేస్తం : కోలన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ అధికారమేనని హస్తం అన్ని వర్గాల ప్రజల నేస్తమని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం గాజులరామారం డివిజన్ లోని గాజుల రామారం లో గల చిత్తారమ్మ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెయ్యి మందితో పెద్ద ఎత్తున పాదయాత్రగా "రోడ్ షో "ప్రారంభించి టీ టైం పాయింట్ మీదుగా ఇందిరా నగర్,చంద్రగిరి నగర్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో మీ సంపూర్ణ మద్దతు తనకు తెలిపి చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ ల గురించి వివరిస్తూ వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను ఒక్కొక్కటిగా తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ పాదయాత్రగా ముందుకు సాగారు. శ్రీనివాస నగర్ చౌరస్తా మీదుగా మీసేవ శ్రీరామ్ నగర్ చౌరస్తా నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ , రోడ మెస్త్రీ నగర్ , చివరగా అక్ష మస్జిద్ వద్ద రోడ్ షో ముగిసింది. ఈ రోడ్ షో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ లో ఆయన సమక్షంలో చేరారు. వారికి కండువాయేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు జ్యోత్స్న శివారెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, సయ్యద్ జహంగీర్ భాయ్, ఎండీ.లాయక్, శ్రీధర్ వర్మ, బోయిని వెంకట్, సంపత్ సింగ్, మహమ్మద్ గఫ్ఫార్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ కా "బాద్ షా" కూన శ్రీశైలంగౌడ్

- ప్రముఖ సినీనటుడు, బీజేపీ ఎంపీ. రవికిషన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టిస్తుందని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఘన విజయం సాధించి కుత్బుల్లాపూర్ కా "బాద్ షా" అవుతారని ప్రముఖ సినీనటుడు గోరఖ్ పూర్ ఎంపీ. రవికిషన్ కార్యకర్తల్లో జోష్ నింపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం చింతల్ డివిజన్ పరిధిలోని న్యూ లాల్ బహదూర్ నగర్, వివేకానంద్ నగర్, శ్రీనివాస్ నగర్, రోడమేస్త్రి నగర్, వల్లభాయ్ పటేల్ నగర్‌లలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌తో కలిసి రోడ్ షో ప్రచారం ముమ్మరం చేశారు. ప్రతి ప్రాంతంలో కూన శ్రీశైలంగౌడ్‌కు పెద్ద ఎత్తున ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మరొకసారి బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తారని, పుట్టిన పసిబిడ్డ మీద కూడా లక్షల రూపాయల అప్పు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే గ్యారెంటీ లేదని, కాంగ్రెస్ పార్టీ స్కీములకు కూడా గ్యారెంటీ లేదని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానని, బస్తీ దవాఖానల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎంపీ.రవికిషన్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు కోట్లాది రూపాలు కేటాయించి అభివృద్ధి పనులు చేసిందని, రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తే నిజమైన బంగారు తెలంగాణగా మారుస్తుందని అన్నారు. కుత్బుల్లాపూర్‌లో బీజేపీ అభ్యర్థి శ్రీశైలం గౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రాజా కొట్టే సదానంద్, పలు ప్రాంతాల బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలను గాలికివదిలేసిన ఎమ్మెల్యే 'దేవిరెడ్డి సుధీర్ రెడ్డి'

- స్వతంత్ర అభ్యర్థుల ఫోరమ్ అభ్యర్థి మంచాల శ్రీకాంత్ గెలిపించండి

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థుల ఫోరం సూచించింది. ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థుల ఫోరం అభ్యర్థి మంచాల శ్రీకాంత్ ను గెలిపించాలని ఫోరం అధ్యక్షులు అయ్యాల సోమయాజులు, నాగ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రంగు షణ్ముఖ చారి, ప్రధాన కార్యదర్శి కె.రవి, కార్యదర్శులు కీర్తిరాణి, ప్రసన్న కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు జోత్స్న రాణి విజ్ఞప్తి చేశారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారని, కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్ల వద్ద కమిషన్లు నొక్కడం తప్ప సుదీర్ రెడ్డి నియోజక వర్గంలో చేసింది ఏమి లేదని విమర్శించారు. అనంతరం అభ్యర్థి మంచాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఉమ్మడి అభ్యర్థిగా తనను ఎన్నుకున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కూటమిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు ఈ కమిటీలో ఉన్నారని, ఈ నియోజకవర్గంలో బాధించబడే ప్రజలం దరి తరపున పోరాడే నాయకులు నాతో పాటు ఈ కమిటీలో ఉన్నారని ఆయన చెప్పారు.ఇక్కడ నుంచి పోటీ చేసే అభ్యర్థులు అందరు నాన్ లోకల్ వాళ్ళని ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు నాన్ లోకల్ అభ్యర్థులు కాబట్టి లోకల్‌లో ఉన్నటు వంటి మీరందరూ కలిసి నన్ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.లోకల్ ప్రజలు లోకల్ వ్యక్తిని గెలిపించుకుంటే లోకల్ ఉండే అన్ని సమస్యలు తీర్చగలనని కాబట్టి తనకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | నవంబర్ 24 2023 | www.navatelangana.com

ముషీరాబాద్ గణేష్‌నగర్‌లో బిఆర్ఎస్ పాదయాత్ర



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మె ల్యే ముఠా గోపాల్ గణేష్ నగర్‌లో పాద యాత్ర నిర్వహించారు. ప్రజా సమ స్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కా రానికి కృషి చేస్తానన్నారు బీఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమ వుతుందని తెలి పారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్య క్షులు బల్లా శ్రీని వాసరెడ్డి, సంగిశెట్టి జగ దీష్, చందు, ప్రవీణ్‌రాజ్ పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ దళితుడిని ముఖ్యమంత్రి చేయాలి

- తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే
- దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన సీఎం కేసీఆర్ కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది ఇంది రమ్మ రాజ్యమేనని, అందుకు కాంగ్రెస్ పార్టీ దళితుడిని ముఖ్యమంత్రిగా చేయాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారు. గురు వారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితుడిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేస్తానని చెప్పి రెండు సార్లు మోసం చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి దళితుడిని సీఎంగా చేసి వారి కలలను నిజం చేయాలని ఏఐసీసీ నాయ కురాలు సోనియా గాంధీని ఆయన కోరారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజ నర్సింహ మరేఎవరైనా సీఎం గా చేయాలని కోరారు.తాను త్వరలో ఢిల్లీ వెళ్ళి ఏఐ సీసీ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, అధ్యక్షులు మల్లికార్జు నఖర్గే కు వినతి పత్రాలు అందజేస్తానని చెప్పా రు. రాష్ట్రంలో ఓటర్లు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు గుడ్ బై చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని గ్రహించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, తెలంగాణ కోసం సోనియాగాంధీ వద్ద తనవంతు పాత్ర నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సీఎం కేసీఆర్ సోనియాగాంధీ కాళ్ళు మొక్కారని గుర్తు చేశారు.సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవారే కాదని స్పష్టం చేశారు.చరిత్రలో మంత్రులను బర్తరఫ్ చేసిన సంఘటన కేవలం సీఎం కేసీఆర్ కే దక్కుతుందని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ కుమార్ ను తప్పించి, అగ్రకులానికి చెందిన జి.కిషన్ రెడ్డికి కట్టబెట్టడంలో మతాలబు ఏంటని ప్రశ్నించారు. అలాంటప్పుడు బీజేపీ బీసీ ముఖ్యమంత్రి ప్రకటి ంచడం బూటకమని, ఓట్ల కోసం బీసీలను మభ్యపెట్టడమేనని ఆయన విమర్శించారు. ప్రధాని మోడీకి చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీక రణను పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదిం చాలని డిమాండ్ చేశారు.అప్పుడు దళితులపై మోడీకి ఉన్న ప్రేమ తెలుస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్రం నిధులనూ రాష్ట్ర సీఎం దుర్వినియోగం చేశారు

-కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ

నవతెలంగాణ-బంజారాహిల్స్



కేంద్రం నిధులనూ రాష్ట్ర సీఎం దుర్వినియోగం చేసి బడుగు బలహీ ‌న వర్గాల ప్రజలకు కుచ్చు టోపి పెట్టారని విమర్శించారు. ఖైరతా బాద్ నియోజకవర్గంలో కమలం వికాస మహిళ ఆత్మీయ సమ్మేళ నంలో కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ పాల్గొని ఖైరతాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి కి మద్దతుగా బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బంజారాహిల్స్, ఆనంద్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన మహిళల సమావేశంలో పాల్గొనీ ప్రసంగించారు. కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ మాట్లాడుతూ ఇచ్చిన హామీలేవి నెరవేర్చని ఏకైక సీఎం దేశంలో కేసీఆర్ ఒక్కరేనని వారు అన్నారు. దళితుడుని ముఖ్యమంత్రి,మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి,డబల్ బెడ్రూలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు వీటన్నింటినీ పక్కకు పెడితే తనకు రావాల్సిన లాభాలను మాత్రం పదింతలు పెంచుకొని ఆయన ఖజానా నింపుకున్న ఘనుడని అన్నారు. టీఎస్పీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి,అదే కార్యాలయం ద్వారా పేపర్ లీక్ తో అభ్యర్థుల విద్యార్థుల భవిష్యత్తును సందిగ్ధంలో తోశేశారనీ ఆమె మండిపడ్డారు.

ఎరుకల జాతి సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేసింది

- కాంగ్రెస్ పార్టీకే తమ మద్దతు తెలంగాణ ఏకలవ్య ఎరుకల సంఘాల జేఏసీ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎరుకల జాతి సంక్షేమం కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎరుకల జాతి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలంగాణ ఏకలవ్య ఎరుకుల సంఘాల జేఏసీ ప్రకటిం చింది. దశాబ్దా కాలంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎరుకల జాతికి ఏమి చేయలేదని ఆరోపిం చింది.గురువారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ రాష్ట్ర ముఖ్య సలహాదారులు సుల్తాన్ యాద గిరి, తెలంగాణప్రదేశ్ ఎరుకల సంఘం సం యుక్త కార్యదర్శి బి.రఘు తదితరులు మాట్లా డుతూ 1976లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల జాతిని ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు, రాజకీ య పున రావాసం కల్పించి విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ఆదు కుందని గుర్తు చేశారు.ఎరుకల జాతి ఆర్థికా భివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఫైనాన్స్ కార్పొరే షన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది రూ.500 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పి స్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపిం చారు.బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో ఎరుకల జాతికి ఎమ్మెల్సీ, కార్పొరేటర్, నామినేటెడ్ పదవులను ఇవ్వలేకపోయిందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో 7 లక్షల మంది ఎరుకల జాతి ఓట్లు ఉన్నాయని, వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర నాయకులు పాండు, రాధాకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

వజ్ర ఫ్లాగ్ మార్చ్ ప్రదర్శన



నవతెలంగాణ-బంజారా హిల్స్

ఓటు హక్కును వినియోగించుకోండి శాంతి భద్రతలకు విఘతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సెంట్రల్ జోన్ అడిషనల్ డీసీపీ ఆనంద్తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని,శాంతి భద్రతలకు భంగం కలుగకుండా చూడాలని ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఖైరతాబాద్,సైఫాబాద్,నాంపల్లి పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసు అధికా రులు,సిబ్బంది గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సెంట్రల్ జోన్ అడిషనల్ డీసీపీ ఆనంద్, సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కుమార్ పర్యవేక్షణలో భూ లక్ష్మి దేవాలయం నుంచి వీరనగర్, చింతలబస్తీ ప్రభుత్వ పాఠశాల, ప్రేమ్ నగర్, ఆనంద్ నగర్, వెంకటరమణ కాలనీ, హెల్ టాప్ కాలనీ మీదుగా జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు బాలగోపాల్, లక్ష్మీకాంత్ రెడ్డి, అభిలాష్, డీఐలు ధర్మారావు, నాగార్జున, ఆయా స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న నాంపల్లి రైల్వే పోలీసులు





నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మరణించిన ఓ పేదింటి గిరిజన మహిళ మృత దేహానికి నాంపల్లి రైల్వే పోలీసులు అంత్య క్రియలు నిర్వహించి మానవ త్వాన్ని చాటుకున్నారు. 14వ తేదీన బోరబండ రైల్వే ట్రాక్ వద్ద ఓ పేదింటి గిరిజన మహిళ మృతదేహం పడి ఉన్నట్లు నాంపల్లి రైల్వే పోలీసులకు సమాచారం అం దింది. దీంతో సంఘటన స్థలానికి చేరుకొని గాయాల పాలైన మహిళను గాంధీ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. చికిత్స పొందుతున్న మహిళ నుంచి వివ రాలను పోలీసులు సేకరించి కుటుంబ సభ్యులు తెలియజేశారు. పాలవంచ ప్రాం తానికి చెందిన గంగులోతి బుజ్జి (అలియాస్ లక్ష్మి) (39) చికిత్స పొందుతూ 20వ తేదీన మృతి చెందింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు పోలీసులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆర్థిక స్థితి బాగా లేకపోవడంతో మృతిదే హానికి అంత్యక్రియలు కూడా నిర్వహించడానికి వారికి ఆర్థిక స్తోమత లేకపో వడంతో నాంపల్లి రైల్వే పోలీసులు మానవత్వంతో ఆర్థిక సాయం అందించారు. మృతు రాలి కుటుంబ సభ్యులు బన్సీలాల్‌పేట స్మశాన వాటికలోఅంత్యక్రియలు నిర్వహి ంచారు. మృతురాలి కుమారుడు గణేష్ నాంపల్లి రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్‌లు నర్సింగ్‌రావు, నర్సింగ్‌రాథోడ్, శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | నవంబర్ 24 2023 | www.navatelangana.com

హస్తాన్ని నమ్మండి నన్ను ఆశీర్వదించండి

ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయ రెడ్డి



నవతెలంగాణ - బంజారా హిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమా యత్ నగర్ డివిజన్ పరిధిలోని దత్తనగర్, జనార్దన్బాడ, చంద్రానగర్, చాంది నగర్, ఓల్డ్ కమల స్థానిక ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని తన తండ్రి పీజేఆర్ లాగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని ఆమె తెలియజేశారు. గెలిచాక ఆరు గ్యారెంటీలను పక్కాగాఅమలు చేసి ప్రజాఅభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి పేదవారికి అండగా ఉంటాననీ తెలి పారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజ కవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయ కులు, ఎన్ఎస్యుఐ నాయకులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీవాసులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచుతామనే పార్టీకే ఓటు వేయాలి

ఆల్ ఇండియా ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రెసిడెంట్ ఆళ్ల రామకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీసీ రిజర్వేషన్లు పెంచుతామనే పార్టీకే ఓటు వేయాలని ఆల్ ఇం డియా ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రెసిడెంట్ ఆళ్ల రామకృష్ణ పిలుపు నిచ్చారు.బీహార్ రాష్ట్రంలో కుల గణన చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను 65 శాతానికి పెంచడం ఒక చారిత్రాత్మక ఘట్టం అన్నారు.దీనిని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో వెంటనే కులగణన చేసి రిజర్వేషన్స్ పెం చాల్సిన బాధ్యత రానున్న ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ మేరకు గురు వారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసో సియేషన్ (ఏఐఓబీసీఎస్ఏ) జాతీయ అధ్యక్షులు కిరణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ కులగణన చేయాలని తాను సుప్రీంకోర్టులో కేసుస్తే బీజేపీ, కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేస్తూ భారతదేశంలో బీసీల కులగణన అసాధ్యమని చెప్పారని తెలిపారు. ఏఐఓబీసీఎస్ఏ జాతీయ అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ బీసీ యువత, విద్యా ర్థులు కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు కనీసం 50 శాతానికి పెంచు తామనే పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఏఐఓబీసీఎస్ఏ జాతీయ కార్యదర్శి సాయికిరణ్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఉర్సు కొండల్, తెలంగాణ ఇంచార్జ్ బొమ్మ ప్రవీణ్, హైద రాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయం అధ్యక్షులు వర్షం మల్లేష్, కార్యదర్శి శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ముదిరాజ్‌ల అభ్యున్నతి

కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్‌తోనే ముదిరాజ్‌ల అభ్యున్నతిసా ధ్య మవుతుందని ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నా రు. నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్య క్షుడు పట్నం విజయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముషీ రాబాద్ డివిజన్ ఎంసీహెచ్ క్వాటర్స్‌లోని కమ్యూనిటీహాల్‌లో సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి అంజన్ కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూకాంగ్రెస్‌తోనే ముదిరాజ్‌ల అభ్యు న్నతి జరుగుతుందని ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నా రు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమ వుతుందని నమ్మి ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన అన్ని కులా ల వారు, అన్ని మతాల ఓట ర్లు, ప్రజలు మద్దతు ఇస్తున్నా రన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం ముది రాజ్ సంఘం అధ్య క్షుడు పట్నం విజ య్ ముదిరాజ్ మాట్లాడు తూ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ గెలిపిస్తేనే నియోజక వర్గంలోని ముదిరాజ్‌లకు న్యాయం జరుగుతుం దన్నారు. అంజన్‌కే మా పూర్తి మద్దతు అని స్పష్టం చేశా రు. ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి లింగంముదిరాజ్, నాయకులు రామకృష్ణ, సిహెచ్.రాజు, నాగేష్ ముది రాజ్, తరుణ్ రాజ్, దీపికా ముదిరాజ్, అశ్విని ముదిరాజ్, గాయత్రి, లావణ్య, సంగీత మంది ముదిరాజ్ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బి ఆర్ ఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు భారీ స్థాయిలో కార్యకర్తలు నాయకులతో కలిసి నియోజకవర్గం నుంచి వెళ్లామన్నారు. ఈ సమావేశంలో కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యామ్ యాదవ్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ కుమార్, ఎన్నికల ఇంచార్జ్ లు బొట్టుశీను,అజయ్‌కుమార్,మల్లికార్జున్‌రెడ్డి, పోతుల శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు

కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు మహిళలు ఆకర్షితులవుతున్నారు

కాంగ్రెస్ సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్



నవతెలంగాణ - ముషీరాబాద్

కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు మహిళలు ఆకర్షితులవుతు పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. భోలక్‌పూర్ డివిజన్ కు చెందిన ఎంఎస్.శ్వేత తో పాటు పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనిల్ కుమార్ యాదవ్ హాజరై శ్వేత తో పాటు మహిళలకు కండువాలు కప్పు పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ముషీరాబాద్ లో అభివృద్ధి కుంటుపడి దిందని, అధికార పార్టీ ఎమ్మెల్యే పట్టించుకోలేదని అన్నారు. ఎమ్మెల్యేగా అంజన్ కుమార్ యాదవ్ ను గెలిపిస్తే నియోజకవర్గంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కట్కూరి గిరిజ, రాధ, దుర్గ, లావణ్య తదితరులు ఉన్నారు. అంతకుముందు మల్లన్న దేవాలయం నుండి శ్వేత ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు జరిగింది.

బండారికి మద్దతుగా కేటీఆర్ రోడ్డు షో..





నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు మద్దతుగా ఈసీఐఎల్ క్రాస్‌రోడ్డు వద్ద మంత్రి కేటీఆర్ గురువారం రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..బండారి లక్ష్మారెడ్డిని గెలు పునకు అందరూ సమిష్టిగా పని చేస్తున్నారని తెలిపారు. ఇక్కడికి వచ్చిన మీ అందరిని చూస్తుంటే ఏ పోటీ లేకుండానే ఎలక్షన్ అయిపోయినట్లుగా కన్పిస్తోందన్నారు. గడచిన ఐదేండ్లలో ఉప్పల్ నియోజకవర్గంలో మంచి నీళ్ళు, రోడ్లు వేసి అభివృద్ధి చేశామని తెలిపారు. ఇంకా చెయాల్సిన పను లు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. 30 తారీఖు మీరందరూ ఓటింగ్‌లో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి, అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మెట్రోను ఈసీఐఎల్, కాప్రా దాక తీసుకు పోతామని చెప్పారు. డ్రయినేజీ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఉప్పల్ ఉండే పారిశ్రామిక వాడల వారందరికీ 24 గంటలు కరెంట్ ఇవ్వడంతో ఉత్పత్తి సంపూర్ణంగా జరుగుతుందన్నారు. డిసెంబర్ 3 తర్వాత కేసీఆర్ సీఎం అయ్యాక మరో నాలుగు కొత్త కార్యక్రమాలు మొదలు పెట్టబో తున్నామని చెప్పారు. సౌభాగ్య లక్ష్మీ పథకం కింద 18 ఏండ్లు నిండిన మహిళలందరికీ నెలకు రూ.3వేల భృతి అందజేస్తామని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం ఇస్తామన్నారు. కార్యక్ర మంలో స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్ ప్రధాన కార్యదర్శు లు ,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పండ్లు అమ్మే వారి కష్టాలు తనకు తెలుసుని వారికి ఇబ్బందులు లేకుండా అండగా నిలుస్తానని ప్రభుత్వ స్థలాల వద్ద వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తానని తెలియజేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని చూపిస్తున్న దృశ్యం
నవతెలంగాణ-బంజారాహిల్స్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

బీసీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

బీసీల అభివృద్ధి బీసీ సంక్షేమంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంకు డాక్టర్ కోట నీలిమ హాజరై ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ.. బీసీలలోని అనేక కులాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రత్యేక కేటాయింపులు చేశారని ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ బిల్లులు బీసీలకు ప్రత్యేక కోట ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ నీలిమక్కకు బీసీలలోని అన్ని సంఘాలు, వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే బీసీలు ఉన్నారని స్పష్టం చేశారు.

సికింద్రాబాద్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు

సర్వం సిద్ధం

- పూర్తి కావొచ్చిన ఏర్పాట్లు, ఓయూలో డీఆర్సీ కేంద్రంలో ముమ్మర ఏర్పాట్లు
- జోరుగా ఓటరు స్లిప్స్ పంపిణీ







నవతెలంగాణ-ఓయు

సికింద్రాబాద్ నియోజకవర్గ (70), 2013 అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం గడువు ముగిస్తున్న తరుణంలో సికింద్రాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.ఎల్లారెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఇస్లావత్ పాండు నాయక్‌ల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల అధికారులు, పోలింగ్ అధికారులు, ఉద్యోగులకు సిబ్బంది శిక్షణ పూర్తి చేశారు. ఈ ఎన్నికలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య జి.రాం రెడ్డి క్లాస్ రూమ్ కాంప్లెక్స్‌లో " డిస్ట్రి బ్యూషన్ రిసివింగ్ అండ్ కౌంటింగ్ సెంటర్" (డీఆర్సీ) ఏర్పాటు చేశారు. ఇక్కడే అధికారులు గత కొన్ని రోజులుగా ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నమయ్యారు. ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. పోలింగ్ స్లిప్స్ పంపిణీ జరుగుతుందని సికింద్రాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.ఎల్లరెడ్డి తెలిపారు. ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణలో ఆఫీసర్లు, పోలింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది, 4వ, తరగతి ఉద్యోగులు మొత్తంగా 4,569 మందితో పాటుగా 153 మంది వాలంటీర్స్ కూ డా వివిధ రూపాల్లో సేవాలు అందించనున్నారు.

జోరుగా ఓటరు స్లిప్స్ పంపిణీ

గత వారం రోజుల నుండి ఓటర్ల స్లీప్స్ బూత్ లెవల్ ఆఫీసర్స్ ద్వారా, ప్రతి 10 పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవల్ ఆఫీసర్స్ పర్యవేక్షణలో స్లీప్స్ ఇంటి ఇంటికి పంపిణీ చేస్తున్నామని ఎల్లారెడ్డి పేర్కొన్నారు. ఒక వేళ స్లీప్స్ అందకుంటే స్థానిక ఏరియా సూపర్ వైజర్స్, ఈఆర్ఓలను సంప్రదించాలని, లేని ఎడల "మై ఓటర్ హెల్ప్ లైన్" ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఇక పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ఓటర్లు విధిగా ఓటర్ స్లీప్స్‌తోపాటుగా ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకువెళ్లాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగుల కోసం నూతనంగా వీరు ఇంటి నుండి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం ఇచ్చామని దీనికి ప్రత్యేకంగా ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించమన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించటానికి ఇంటికి ఎదుట స్టిక్కర్స్ అతికించమన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగుల కోసం కొత్తగా ర్యాంపులు, వీల్ చైర్స్ ఏర్పాటు చేసినట్లు ఎల్లారెడ్డి చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోపల మైక్రో అబ్జర్వార్ పర్యవేక్షిస్తున్నారు.

పూర్తిస్థాయిలో సికింద్రాబాద్ ఎన్నికల సమాచారం

సికింద్రాబాద్ నియోజకవర్గం (70), మొత్తం ఓటర్లు 2 లక్షల 62 వేల 517, మహిళల ఓటర్స్ - 1,30,716, థర్డ్ జెండర్స్ - 25,

2018 సంవత్సరం ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య

2,37,971, గత ఎన్నికల్లో పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్లు-1, 316,20, శాతం-55.3%, బూతుల సంఖ్య - 220 , లోకేషన్స్ -19, అత్యంత సున్నితమైన, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు- 68,

ఈ సంవత్సరం పెరిగిన ఓటర్స్ సంఖ్య - 14,000, దానిలో 18, 19 సంవత్సరాల యూత్ ఓటర్లు ఎక్కువ ఉండగా, ఇక ఇతర ప్రాంతాల వారు కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు.

ఇక్కడ ఉన్న స్లమ్స్ సంఖ్య -06, ఈవీఎం పూర్తిస్థాయిలో సమాచారం-1, బ్యాలెట్ యూనిట్ 2, కంట్రోల్ యూనిట్ 3.వివి ప్యాట్స్ మొత్తం కలిపి రిజర్వ్‌తో కలిపి - 1150ను అందుబాటులో ఉంచారు.

బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య - నోట గుర్తుతో కలిపి 24, ఒకొక్క పోలింగ్ కేంద్రంలో 1500 మంది ఓటు హక్కును వినియోగించుకొనున్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్

నవతెలంగాణ-బంజారా హిల్స్

అభివృద్ధికి ఆకర్షితులై జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్, జైల్‌సింగ్ నగర్ వినాయక్‌నగర్ మల్లేష్, శ్రీనివాస్, దయానంద్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్, స్థానిక కార్పొరేటర్ వెంకటేష్‌లు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ ఎన్నికల వేళలో వచ్చి కలిబిలి మాటలు చెప్తే నమ్మడానికి తెలంగాణ ప్రజలు ఏమి ఆలోచించకుండా నిర్ణయం తీసుకునేవారు కాదని, అభివృద్ధి జరిగేది బీఆర్ఎస్‌తోనే బీఆర్ఎస్ పార్టీనీ విమర్శించడమే జాతీయ పార్టీల నాయకుల పనిగా మారిందని ఎద్దేవా చేశారు. వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలో మెట్టు రాజేష్ యాదవ్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా గడపగడపకు ప్రచారంలో భాగంగా తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోని వివరించారు. సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం గెలుపు కొరకు ఇంటింటి ప్రచారంలో పాల్గొని అభివృద్ధి సంక్షేమ పథకాల మేనిఫెస్టోని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



స్టడీ అబ్రాడ్ ఫెయిర్‌కు విశేష స్పందన

నవతెలంగాణ-ఓయూ

హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్, (హెచ్‌సీడీసీ) ఉస్మానియా యూని వర్సిటీ, గ్లోబల్ ఎడ్యుకేషన్ కెరీర్స్ ఫోరమ్ (జీఈసీఎఫ్) సహకారంతో గురువారం ఓయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో "స్టడీ అబ్రాడ్ ఫెయిర్"ను నిర్వహించారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మెన్ ప్రో.ఆర్.లింబాద్రి, సీనియర్ ప్రొఫెసర్ ఓయూ రిజిస్ట్రార్ పి.లక్ష్మీనారాయణ, సీనియర్ ప్రొఫెసర్ ఓయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఓయూ ప్రిన్సిపాల్ ప్రో.శ్రీరాం వెంకటేష్, హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రో.సివి.రంజని కోఆర్డినేటర్ ప్రో.పి.మురళీధర్ రెడ్డి, హెచ్‌సీడీసీ, శ్రీ లక్ష్మీ నారాయణన్, సెక్రటరీ జీఇసీఎఫ్ పాల్గొన్నారు. 5 దేశాలలోని 39 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు యుఎస్ కె, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, ఫ్యాకల్టీ సభ్యులు, రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి 800 మంది విద్యార్థులు పైగా విద్యార్థులు ఫెయిర్‌లో పాల్గొన్నారు. హెచ్‌సీడీసీ, డైరెక్టర్ ప్రో.రంజని ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఫెయిర్‌కు హాజరైన విశ్వవిద్యాలయ ప్రతినిధులతో ఇంటరాక్ట్ చేయడం ద్వారా విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న విభిన్న అధ్యయనాల గురించి తెలుసుకోవడానికి ఈ గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులను కోరారు. వాణిజ్యం, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఆర్ట్స్, సోషల్ సైన్సెస్, సైన్సెస్ మొదలైన అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ ఫెయిర్‌లో ప్రయోజనం పొందవచ్చు అన్నారు. సీనియర్ ప్రొఫెసర్ రిజిస్ట్రార్ పి. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఓయూ తన చిరునామాలో వీసా పొందడం, విదేశాలలో వివిధ ఎంపికలు పొందడం కోసం విద్యార్థులకు అనేక విలువైన చిట్కాలను అందించారు. శ్రీరామ్ వెంకటేష్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ప్రిన్సిపాల్, ఓయూ ఈ ఫెయిర్‌ను నిర్వహించినందుకు మానవ మూలధన అభివృద్ధి కేంద్రం (హెచ్‌సీడీసీ), జీఈసీఎఫ్ ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థులకు ఉచిత ఐఈఎల్‌టీఎస్ శిక్షణను అందించిన జీఈసీఎఫ్‌ని అభినందించారు. సీనియర్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్, ఈ అద్భుతమైన చొరవ కోసం (హెచ్‌సీడీసీ), జీఈసీఎఫ్‌ని అభినందించారు. డా.పి. మురళీధర్ రెడ్డి కృతజ్ఞతలను తెలిపారు.



బీఆర్ఎస్‌ను ఓడించండి

- కాంగ్రెస్, మిత్రపక్షాలైన సీపీఐ అభ్యర్థులను గెలిపించండి
- సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



నవ తెలంగాణ-ఓయూ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా "తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు ప్రభుత్వ వైఫల్యాలు రాబోయే ఎన్నికలలో విద్యార్థుల కర్తవ్యం" అనే అంశంపై విద్యార్థి సంఘాలు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ ఆధ్వర్యంలో "చర్చ గోష్ఠి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి కే.నారాయణ ముఖ్యఅతిథిగా చర్చలో పాల్గొని విద్యార్థులు సంబంధించిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి కే. నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఏ ఆకాంక్షల కోసం పనిచేస్తామో ఆ ఆకాంక్షలు నెరవేరలేదని తెలంగాణలో కుటుంబ, అవినీతి పాలన పెరిగిపోయిందన్నారు. దానికి నిదర్శనమే ఈమధ్య మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలలో అవినీతి జరిగిందన్నారు. అదేవిధంగా ప్రత్యేక రాష్ట్రం వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు అదే విధంగా తెలంగాణలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయ విద్యార్థులు చురుకైన పాత్ర పోషించారు. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా పలు కోర్సుల ఫీజులు పెంచుతూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసి ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇచ్చారని అందుకోసం రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్‌నీ ఓడించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. గ్రూప్1, గ్రూప్2 ఎగ్జామ్‌లను నిర్వహించడంలో టీఎస్పీఎస్సీ పూర్తిగా విఫలమై, ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగాయని దీని ద్వారా నిరుద్యోగులు మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. కాబట్టి ఉద్యోగాలు ఇవ్వని బీఆర్ఎస్‌ని ఓడించాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్ నెల్లి సత్య, ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్, పిడిఎస్యు ఓయూ అధ్యక్షుడు సుమంత్, ఎస్టీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ నాయక్, ఓయూ అధ్యక్షులు మేడ శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ వికాస్ పెద్ద ఎత్తున విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యం డిసెంబర్ 31 వరకు అందించాలి

- ఎఫ్‌సీఐకి రాష్ట్రం నుంచి 20 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్
- సకాలంలో బియ్యాన్ని అందించని మిల్లర్లకు వర్షాకాలం వరి ధాన్యాన్ని నిలిపివేయండి : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

జిల్లాలో 2022-23 రబీ, ఖరీఫ్ సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని సంబంధిత మిల్లర్లు డిసెంబర్ 31 నాటికి అందించాలని అధికారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నందు జిల్లాలోని మిల్లర్లు, సంబంధిత శాఖ అధికారులతో గత ఖరీఫ్, రబీ, 2022-23 సీఎంఆర్ బియ్యంపై నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతో కలసి ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఖరీఫ్, రబీ 2022-23 ఏడాదిలో.. నాగర్ కర్నూల్ జిల్లాలో 109 మిల్లులకు 2,99,663 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం అందించినట్టు తెలిపారు. మిల్లుల నుంచి 2,15,098 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ఎఫ్‌సీఐకి అందించాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 23శాతం అంటే 45,645 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే అందించి రాష్ట్రంలో జిల్లా చివరి స్థానంలో ఉందని మిల్లర్లపై అసహనం వ్యక్తం చేశారు. డిసెంబర్ 31 నాటికి 1,55,953 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని అందించాలని ఆదేశించారు. మిల్లర్లు సీఎంఆర్ బియ్యానికి సంబంధించి వ్యయపట్టికలు సరిచూసుకోవాలని, ఎప్పటికప్పుడు సంబంధిత నివేదికలను కార్యాలయంలో అందించాలని తెలిపారు. అదేవిధంగా 2021 రబీకి సంబంధించి 6,900 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం కూడా ఇప్పటివరకు ఎఫ్‌సీఐకి పెట్టని మిల్లులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, ఎఫ్‌సీఐ.. నుంచి 20 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ తీసుకునేందుకు అనుమతిచ్చిందన్నారు. అనంతరం నెల్లికొండలోని సత్యసాయి బాయిల్డ్ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో ఉన్న వరి ధాన్యం, బియ్యం విలువలను పరిశీలించారు. సమావేశంలో డీఎస్‌ఓ స్వామి, సివిల్ సప్లై డీఎం బాల్‌రాజ్, రాజేందర్, జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి రవి, నవీన్, హకీం రాజేష్ ,ప్రతాపరెడ్డి మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9 వేలు అమలు చేయాలి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు టాప్రా వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోని ఈపీఎస్-95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ల అసోసియేషన్ (టాప్రా) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను గురువారం టాప్రా ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. దశాబ్దాలుగా పెరగని పెన్షన్‌తో సతమతమవుతున్న ఈపీఎస్-95 పెన్షన్ దారులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసింది. కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలకు పెంచి, దానిపై కరువుభత్యం చెల్లించాలని కోరారు. హయ్యర్ పెన్షన్‌పై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలనీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యం ప్రకటించిన ప్రతిసారీ ఈపీఎస్-95 పెన్షన్ దారులకూ కరువుభత్యం ప్రకటించాలని సూచించింది. వారికి ఉచిత వైద్య సహాయం అందించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న "ఆసరా" పెన్షన్‌లను ఈపీఎస్-95 పెన్షనర్లకూ ఇవ్వాలని కోరింది. కేరళలో ఇలా అమలవుతున్నదని గుర్తు చేసింది. సీనియర్ సిటిజన్లకు రైలు ప్రయాణంలో రాయితీని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టాప్రా నాయకులు బాలగంగాధర్, విజయ్ కుమార్, నిరంజన్, అశోక్, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మొగులు.. గుబులు..

కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులు

- కరీంనగర్ జిల్లాలో కొనుగోలు లక్ష్యం 4.5లక్షల మెట్రిక్‌టన్నులు
- ఇప్పటివరకు సేకరించిన ధాన్యం లక్ష మెట్రిక్‌టన్నుల మాత్రమే
- ప్యాడీ సెంటర్ల వద్ద ఆందోళనలో రైతాంగం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ వానాకాలం రైతాంగానికి కలిసొచ్చింది. సాగు ప్రారంభంలో కొంత వర్షాభావ పరిస్థితులు వెంటాడినా తీరా జులై, ఆగస్టు చివరి వారం వరకు కురిసిన భారీ వర్షాల తరువాతనే నాట్లు ముమ్మరం చేసుకున్నారు. దానికితోడు పెద్దగా తెగుళ్ల బెడద లేకుండా కాలం కలిసొచ్చి ఎకరాకు 35 నుంచి 40 బస్తాలపైనే ధాన్యం దిగుబడి రావడంతో రైతులంతా సంతోషించారు.

తీరా కోత సమయానికి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు రావడంతో అధికారులంతా ఎలక్షన్ ఏర్పాట్ల చుట్టే తిరిగారు. దాంతో తీరిగ్గా గత నెల 26న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణపై ప్రణాళికలు రూపొందించారు. దాంతో నవంబర్ మొదటివారం తరువాతనే ప్యాడీ సెంటర్లు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కోతలన్నీ పూర్తయి ధాన్యమంతా కల్లాలు, ప్యాడీ సెంటర్లలో ఆరబెట్టుకోగా.. గురువారం సాయంత్రం నుంచి వాతావరణం చల్లబడి అక్కడక్కడా జల్లులు పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



కరీంనగర్ జిల్లాలో 335 ధాన్యం కేంద్రాలకు 332 కేంద్రాలను ప్రారంభించారు. 321 కేంద్రాల్లో ధాన్యం సేకరిస్తున్నారు. ఇందులో ఐకేపీ 50, పీఏసీఎస్ 233, డీసీఎంఎస్ 49, హెచ్‌ఏసీఏ 3 కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల ద్వారా 16,221 మంది రైతుల నుంచి బుధవారం వరకు 97,523మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. గురువారం 9276 మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ప్రస్తుతం జిల్లాలో వానాకాలం సీజన్ పంటంతా కోత పూర్తయింది. ధాన్యం రాశులన్నీ కల్లాలు, ప్యాడీ సెంటర్లలో ఆరబోసి ఉన్నాయి. ఈ పది రోజుల కాలంలో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల ద్వారా కేవలం 16,221 మంది రైతుల నుంచి 97,523 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ప్రభుత్వం సేకరించింది.

మిగతా సుమారు 3.5లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం అంతా ఆరబోసి ఉంది. ఈ క్రమంలో గురువారం సాయంత్రం నుంచి వాతావరణం చల్లబడిపోయింది. పక్క జిల్లా వరంగల్‌లో ఉదయం నుంచి వర్షం పడుతుండగా.. మెల్లగా దాని సరిహద్దులోని హుజూరాబాద్ నియోజకవర్గం మీదుగా చిరుజల్లులు పడుతున్నాయి. దీంతో ప్రకృతిపరంగా ఏ కష్టమూ, నష్టమూ లేకుండా చేతికొచ్చిన పంట.. ఇప్పుడు వర్షాలు ఊపందుకుంటే పరిస్థితి ఏంటనే ఆందోళనలో రైతులు పడ్డారు. గత యాసంగిలో సాగు ప్రారంభంలో, కోతల సమయంలో కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పుడు చేతికొచ్చిన పంట నీటిపాలవుతుందేమోనన్న బెంగతో ఉన్నారు.

బీసీలు రాజ్యాధికారం చేపట్టాలి

'ధరణి' ఫెయిల్ అని రాష్ట్ర ప్రభుత్వమే చెప్పింది

- నీళ్లు, నిధులు, నియామకాలు సాధనే జనసేన లక్ష్యం
- ధర్మ యుద్ధం చేసేందుకే బీజేపీకి మద్దతు : ఎన్నికల ప్రచార సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్



నవతెలంగాణ-కొత్తగూడెం/సూర్యాపేట

రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ఫెయిలయిందని ప్రభుత్వమే చెప్పిందని, రైతులకు ఉపయోగం లేని ఈ ధరణిని ఎత్తివేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజ్యాధికారం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు.బీజేపీకి మద్దతుగా గురువారం కొత్తగూడెం, సూర్యాపేట ఎన్నికల ప్రచార సభల్లో పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు. కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి ఒక బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే ఆంధ్రాలో రౌడీలు, గుండాలను ఎదుర్కొంటున్నానని చెప్పారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో 19 లక్షల మంది కౌలు రైతులు ఉంటే.. లేరని చెప్పాడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం పాలకులపై ఉందని తెలిపారు. అభివృద్ధి అంతా హైదరాబాద్ చుట్టే జరుగుతుందని, రాష్ట్రంలో ఇతర ప్రాంతాలు అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని చెప్పారు. ఎకరం భూమి రూ.100 కోట్లు అయిందని చెప్పారు.

నీళ్లు, నిధులు, నియామకాలు సాధనే జనసేన లక్ష్యం

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ.. నీళ్ళు, నియామకాలు, నిధులు సాధనకు జనసేన పాటుపడుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లాలో తమ్ముడు సినిమా విజయవంతానికి వచ్చినప్పుడు ఫ్లోరోసిస్ బాధితులను చూడగానే తన మనసు కలచి వేసిందన్నారు. అదే 2008లో జనసేన పార్టీ స్థాపనకు మూల కారణమైందన్నారు. 2009లో నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ గ్రామాల్లో తిరిగి వాటర్ ప్లాంట్స్ పెట్టేందుకు ముందుకు వస్తే స్థానిక రాజకీయ శక్తులు అడ్డుకున్నాయని విమర్శించారు. తనపై ఎక్కువగా ప్రభావం చూపింది గద్దర్ మాటలేని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీతో కలిసి 100 స్థానాల్లో పోటీ చేస్తుండగా, జనసేన 8 స్థానాల్లో పోటీలో ఉందన్నారు. డబల్ ఇంజన్ సర్కారు దిశగా జనసేన కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

గచ్చిబౌలి పరిధిలో రూ.5కోట్లు పట్టివేత

- ముగ్గురు అరెస్ట్

నవతెలంగాణ-మియాపూర్

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీసుస్టేషన్‌లో పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రూ.5 కోట్ల నగదును పోలీసులు పట్టుకొని ముగ్గురిని అరెస్టు చేశారు. గచ్చిబౌలి సీఐ జాన్సన్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికల తనిఖీల్లో భాగంగా కొండాపూర్ బొటానికల్ గార్డెన్ రోడ్‌లోని గచ్చిబౌలిలో పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా.. ఆటుగా వచ్చిన మారుతి బ్రీజా కారును తనిఖీ చేశారు. ఆ కారులో రూ.5 కోట్ల నగదును గుర్తించారు. డబ్బు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు దుగయ్య సంతోష్‌రావు, ముత్యాల నరేష్, చీటి సంపత్ రావును డబ్బు వివరాలను అడిగి విచారించారు. కాగా, వాటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో ఆ డబ్బును సీజ్ చేసి వారిని అరెస్ట్ చేశారు. డబ్బును ఐటీ శాఖ అధికారులకు అప్పగించారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్టు సీఐ తెలిపారు.

ఎంఐఎం అరాచకాలను అడ్డుకుంటా

ఫిరోజ్ ఖాన్

- కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంఐఎం అరాచకాలను అడ్డుకుంటానని కాంగ్రెస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గం అభ్యర్థి ఫిరోజ్ ఖాన్ తెలిపారు. నాంపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జి బాలకిషన్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఫిరోజ్‌ఖాన్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీల సహకారంతో ఎంఐఎం దోపిడీ, అరాచకాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఎంఐఎం ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సరైన పెరుగుదలకు పోషకాహార కీలకం

నవతెలంగాణ - హైదరాబాద్



ప్రపంచవ్యాప్తంగా ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లల ఎదుగుదల పట్ల కొన్ని సార్వత్రిక ఆందోళనలను పంచుకుంటారు, ముఖ్యంగా పిల్లల ఎత్తు, బరువు వంటి ముఖ్య మైలురాళ్లను ట్రాక్ చేయడానికి సంబంధించి. బాల్యం వేగవంతమైన ఎదుగుదల దశను సూచిస్తుంది. ఈ విషయంలో పిల్లలు వెనుకబడినప్పుడు, అది తల్లిదండ్రుల్లో ఆందోళనలు, ఉద్వేగాలను రేకెత్తిస్తుంది. వృద్ధిలో ఈ విధమైన వెనుక బాటు ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ వంటి వివిధ జీవనశైలి కారకాలతో ముడిపడి ఉంటుంది. పోషకాహార లోపం అనేది ఎదుగుదల లోపం (వయస్సుతో పోలిస్తే తక్కువ ఎత్తు), తక్కువ బరువు (వయస్సులో ఉండా ల్సిన దానికంటే తక్కువ బరువు) మరియు వాస్టింగ్ (ఎత్తుతో పోలిస్తే తక్కువ బరువు) వంటి అనేక రూపా లలో ఉండవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2022 నివేదిక ప్రకారం, 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 149 మిలియన్ల మంది పిల్లలు వారి వయస్సుకు ఉండాల్సిన దాని కంటే తక్కువ ఎత్తుతో ఉన్నారు. 40.6 మిలియన్ల మంది ఐదేళ్లలోపు పిల్లలతో ప్రపంచవ్యాప్తంగా బాల్యంలో పెరుగుదల భారంలో దాదాపు మూడింట ఒక వంతు భారత దేశంలోనే ఉంది.

మహబూబ్ నగర్ టెకీకి భారీ జీతంతో ఉద్యోగం

నవతెలంగాణ - మహబూబ్ నగర్



తెలంగాణకు చెందిన ఒక టెక్ ఆశావహుడు, అవినాష్ అలికట్లా స్కేలర్ నుండి అప్స్కిల్లింగ్ తర్వాత అద్భుతమైన రీతిలో 170% జీతం పెంపుతో, ఉత్పత్తి ఆధారిత స్టార్టప్లో సాఫ్ట్వేర్ డెవలపర్ ఇంజనీర్‌గా తన కలల ఉద్యోగాన్ని పొందారు. అతను ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ, ఒక చిన్న పట్టణం నుండి సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆయన ప్రయాణం, అతని సంకల్పం, నైపుణ్య శక్తికి స్ఫూర్తిదాయకమైన నిదర్శనం. తెలంగాణలోని మహబూబ్ నగర్ అనే చిన్న పట్టణంలో పుట్టి పెరిగిన అవినాష్ మొదట్లో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో తన విద్యను అభ్యసించాలని ఆకాంక్షించాడు. అతను ఐఐటీ ప్రవేశ పరీక్షలకు శ్రద్ధగా సిద్ధమవుతున్నప్పుడు ఐఐటియన్ కావాలనే అతని కల సాకారానికి ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి. టీచింగ్ మెథడాలజీలతో కనెక్ట్ అవ్వడం మరియు సంక్లిష్టమైన భావనల వెనుక ఉన్న లాజిక్ ను గ్రహించడం అవినాష్కి సవాలుగా అనిపించింది. తత్ఫలితంగా, అతను ఒక ప్రైవేట్ టైర్ 2 సంస్థ నుండి ఎలక్ట్రానిక్స్ మరియు టెలికమ్యూనికేషన్స్లో తన బి.టెక్ను కొనసాగించాలని కఠినమైన నిర్ణయం తీసుకున్నాడు. కళాశాల వదిలిన తర్వాత, అవినాష్ స్నేహితులు అతన్ని సాఫ్ట్వేర్ డెవలప్మెంట్లో నైపుణ్యం కలిగిన స్కేలర్ అకాడమీకి పరిచయం చేశారు.

లెక్సస్ డిజైన్ అవార్డ్ ఇండియా 2024కి విశేష స్పందన

నవతెలంగాణ - హైదరాబాద్

లెక్సస్ ఇండియా డిజైన్ అవార్డ్స్ ఇండియా 2024 అసాధారణమైన ప్రతిస్పందనను పొందింది, మునుపటి సంవత్సరాలలో వలె, 2024 ఎంట్రీలు అనూహ్యంగా అధిక స్థాయిని కలిగి ఉన్నాయి. ప్రపంచ వేదికగా, లెక్సస్ ప్రారంభించిన ప్రతిష్టాత్మక డిజైన్ పోటీ, మెరుగైన భవిష్యత్తు యొక్క సారాంశంతో ప్రతిధ్వనించే వినూత్న మరియు స్థిరమైన పరిష్కారాలను వ్యక్తీకరించడానికి డిజైన్ నిపుణులకు ఒక దారిచూపుతుంది. జులై 2023లో ఎంట్రీల కోసం ఏడవ ఎడిషన్ యొక్క పిలుపు యొక్క ప్రకటన భాగస్వామ్యానికి దారితీసింది, భవిష్యత్ విధానం ద్వారా ముందుకు సాగే విలక్షణమైన ఆవిష్కరణల స్పెక్ట్రమ్ను ఆవిష్కరించింది. ఆరు విభిన్న డిజైన్ కేటగిరీలు కాన్సెప్ట్, ఇండస్ట్రియల్, టెక్స్టైల్, ఫర్నిచర్, బిల్ట్ ఎన్విరాన్మెంట్ మరియు టెక్ - పోటీ ఎంట్రీల ప్రవాహాన్ని చవిచూసింది, పారిశ్రామిక డిజైన్ అత్యధిక సమర్పణలను పొందింది, ఫర్నిచర్ డిజైన్ దగ్గరగా ఉంది. ముఖ్యంగా, లెక్సస్ డిజైన్ అవార్డ్స్ వినూత్న దృక్కోణాలు మరియు మార్గదర్శక డిజైన్లను ప్రదర్శిస్తూ అభివృద్ధి చెందుతున్న డిజైన్ స్టూడియోలు మరియు అనుభవజ్ఞులైన నిపుణులను అయస్కాంతీకరించడం కొనసాగిస్తోంది.

25న ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ టూన్ ఫెస్ట్

నవతెలంగాణ - హైదరాబాద్

బాచుపల్లిలోని ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క మొట్టమొదటి టూన్ ఫెస్ట్‌లో ఉత్సాహవంతులైన యువకులు తమ సృజనాత్మకతను ఆవిష్కరించడానికి, కార్టూన్‌లు, సంగీతం వినోదాల ప్రపంచంలోకి ప్రవేశించడానికి సిద్ధంగా ఉన్నారు. నవంబర్ 25, 2023న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహించబడుతుంది. పండుగ నవ్వు, ఉత్సాహం మరియు ప్రతిభతో నిండిన రోజు అని వాగ్దానం చేస్తుంది. ఈ ఈవెంట్‌కు ప్రముఖ నేపథ్య గాయని, వాయిస్ ఆర్టిస్ట్, ఆమె ఆకర్షణీయమైన గాత్రం, బహుముఖ ప్రజ్ఞకు పేరుగాంచిన గీతా మాధురి పాల్గొననున్నారు. టూన్ ఫెస్ట్ పాల్గొనే వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఉత్తేజకరమైన బహుమతులను గెలుచుకోవడానికి అనేక పోటీలు, కార్యకలాపాలను అందిస్తుంది. ఈవెంట్‌లో పబ్లిక్ స్పీకింగ్ పోటీ ఉంటుంది, ఇది పాల్గొనేవారిని పదాల కళ ద్వారా వ్యక్తీకరించడానికి సవాలు చేస్తుంది. అంతేకాకుండా, కార్టూన్ క్యాప్షన్ రైటింగ్ పోటీ పాల్గొనేవారి తెలివి, హాస్యాన్ని పరీక్షిస్తుంది. క్లే మోడలింగ్, కామిక్ రీల్స్, ఫ్యాషన్ షో కూడా ఈవెంట్ యొక్క అగ్ర ఫీచర్లుగా ఉంటాయి. విద్యార్థులు కార్టూన్-మేకింగ్, మ్యాగజైన్ కవర్ కాంటెస్ట్‌లతో డిజిటల్ రంగాల సరిహద్దులను కూడా ముందుకు తెస్తారు. దీని తర్వాత స్టాండ్-అప్ కామెడీ, రాక్ బ్యాండ్ ప్రదర్శన, నృత్య పోటీలు ఉంటాయి.

ఇందిరమ్మ రాజ్యమంటే ఇష్టం లేని పెండ్లి చేసుడు...

కాదంటే కాల్చి చంపుడే....

- కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశారా? : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇందిరమ్మ రాజ్యమంటే ఇష్టం లేని పెళ్లి చేసుడు...కాదంటే కాల్చి చంపుడేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఒక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బలవంతంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన పాపం కాంగ్రెస్ పార్టీదేననీ, ఆ పార్టీ కారణంగానే తెలంగాణ అరిగోసలు పడ్డదని తెలిపారు. అలాంటి రాజ్యం మళ్లీ తెస్తామని ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే చెబుతున్నారనీ, అంత ఇష్టంగా ఉంటే కర్నాటకలో అలాంటి పాలన చేసుకోవాలే తప్ప తెలంగాణకు అక్కర్లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సాధించిన విజయాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అంటే నెర్రలు వేసిన భూములు, విద్యుత్ కోతలు, రైతుల ఆత్మహత్యలు, మహబూబ్‌నగర్ అంటే వలసలు, నల్లగొండ అంటే ఫ్లోరోసిస్ అని ఎద్దేవా చేశారు. తెలంగాణ వచ్చాక బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్లలో కోవిడ్-19 కారణంగా రెండేండ్లు, ఎన్నికలకు మరో ఏడాది పోనూ నికరంగా పాలించిన ఆరున్నరేండ్లలో తెలంగాణ ముఖచిత్రం మారిందని తెలిపారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని భర్తీ చేశారు..? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ జనాభా 4 కోట్లుండగా, పదేండ్ల కాలంలో 1,60,083 ఉద్యోగాలు భర్తీ చేసినట్టు కేటీఆర్ తెలిపారు. రాజస్థాన్‌లో ఎనిమిదిన్నర కోట్ల జనాభా, గుజరాత్‌లో ఆరు కోట్ల జనాభా ఉన్నప్పటికీ ఆ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. అలాంటి పార్టీల నాయకులకు బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము భర్తీ చేసిన ఉద్యోగాల వివరాలతో వెబ్ సైట్‌లో పెట్టామనీ, అవి వాస్తవాలు కాదని చెప్పే దమ్ముందా? ... అని కాంగ్రెస్, బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. ప్రయివేటు రంగంలో లక్షల ఉద్యోగాలు సృష్టించి, ఉపాధి కల్పించామని కేటీఆర్ తెలిపారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ పెంచామనీ, పేదరికాన్ని తగ్గించామనీ, వేగంగా వికేంద్రీకరణ చేశామని కేటీఆర్ తెలిపారు. ధాన్యం దిగుబడి, పంటల విస్తీర్ణం పెరిగిందన్నారు. ఇంటింటికి తాగునీరు సరఫరా అవుతుందన్నారు. చెరువుల పునరుద్ధరణ, పల్లె ప్రగతితో గ్రామాల స్వరూపం మారిందని చెప్పారు. మత్స్యసంపద పెరిగిందన్నారు. కాళేశ్వరం పూర్తి చేశామనీ, మరో ఏడాదిలో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు వంటి పథకాలు మ్యానిఫెస్టోలో పెట్టకుండానే అమలు చేసినట్టు గుర్తుచేశారు.



కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే

- తెలంగాణ గొంతు కేసీఆర్‌ను పీకేసే కుట్ర
- రూ.4వేల కోట్లతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమవుతామని, నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌తో ప్రజలు ఆగమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణకున్న ఒకే ఒక గొంతు కేసీఆర్ అని, ఆయన్ను తెలంగాణ దాటి రాకుండా చూసుకోవాలన్నదే రాహుల్ గాంధీ, మోడీ కుట్ర అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గాల్లో నిర్వహించిన రోడ్ షోల్లో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడుగుతుందని, ఒక్క ఛాన్స్ కాదు 11 ఛాన్సులు ఇచ్చిన జిల్లాలో ఫ్లోరోసిస్, సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించలేదన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.12వేల కోట్లతో ప్రాజెక్టుల నిర్మాణం, జిల్లాలో ఫ్లోరోసిస్ నిర్మూలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అసైన్డ్ భూమి పట్టాదారులకు హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, లిఫ్టులు పూర్తి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

రూ.4వేల కోట్లతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివద్ధి

హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే సైదిరెడ్డి చేశాడని కేటీఆర్ అన్నారు. నూతన ఆర్డీవో, ఈఎస్ఐ ఆస్పత్రి, నేరేడుచర్లను నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆయకట్టు చివరి భూములకు నీరు అందాలనే ఆలోచనతో రూ.1770 కోట్లతో ముత్యాల బ్రాంచ్ జాన్‌పహాడ్ లిఫ్టులను నూతనంగా ఏర్పాటు చేశామన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏర్పాటుచేసిన లిఫ్టులు చాలావరకు మరమ్మతులకు నోచుకోకపోవడంతో తిరిగి ఆ లిఫ్టును మరమ్మతు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.